


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 22-09-2020 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 12 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# పోలీసులను సేవకులుగా గుర్తించాలి

- దేశంలోనే తొలిసారి.. ఏపీ పోలీస్ సరికొత్త యాప్
- రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్లను అనుసంధానిస్తూ కొత్త యాప్
- వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్ ద్వారా ఫిర్యాదుకు అవకాశం
- అత్యవసర సమయాల్లో వీడియో కాల్ చేసే సౌకర్యం

### ఏపీ పోలీస్ సేవా యాప్‌ను ప్రారంభించిన సీఎం






అమరావతి : పాలనలో ఇప్పటికే అనేక సంస్కరణలు తీసుకువచ్చిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దేశంలోనే తొలిసారిగా రాష్ట్ర పోలీస్ శాఖ సరికొత్త యాప్‌ను పరిచయం చేసింది. రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్లను అనుసంధానిస్తూ రూపొందించిన కొత్త యాప్‌ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ యాప్ ద్వారా ప్రజలు పోలీస్ స్టేషన్‌కు వెళ్లే అవసరం లేకుండా 87 రకాల సేవలు అందుబాటులోకి రానున్నాయి. అన్ని నేరాలపై ఈ యాప్ ద్వారా ఫిర్యాదు చేసే అవకాశంతోపాటు ఫిర్యాదులకు రశీదు కూడా పొందే అవకాశం ఉంది. వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్ ద్వారా ఫిర్యాదులతో పాటు అత్యవసర సమయాల్లో వీడియో కాల్ చేసే సౌకర్యం కూడా ఉంది. ముఖ్యంగా మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా 12 రకాల సేవలు అందుబాటులోకి రానున్నాయి. దర్యాప్తు పురోగతి, అరెస్టులు, ఎఫ్ఐఆర్‌లు, రికవరీలు, రహదారి భద్రత,.. సైబర్ భద్రత, మహిళా భద్రత, వివిధ కార్యక్రమాలకు అనుమతులు కూడా ఈ యాప్ ద్వారా పొందవచ్చు. వీటితో పాటు ఎన్‌వోసీలు, లైసెన్సులు,పాస్‌పోర్ట్ సేవలు, ఇతర వెరిఫికేషన్లు అన్ని పోలీసు సేవలను కూడా అందుబాటులో ఉంటాయి. మీడియాలో వైరల్ అయ్యే సమాచారాన్ని నిర్ధారించుకునే తరువాయి 2లో..

# 8 మంది రాజ్యసభ ఎంపీలపై సస్పెన్షన్




న్యూఢిల్లీ: వ్యవసాయ బిల్లులను వ్యతిరేకిస్తూ రాజ్యసభలో ఆందోళన చేపట్టిన విపక్ష ఎంపీలపై చైర్మన్ వెంకయ్యనాయుడు చర్య తీసుకున్నారు. డెరిక్ ఓబ్రెయి న్‌తో పాటు 8 మంది సభ్యులపై రాజ్యసభ సస్పెన్షన్ విధించింది.ఆదివారం రాజ్యసభలో జరిగిన ఘటనను ఆయన గుర్తు చేస్తూ విపక్ష ఎంపీలు సోషల్ డిస్టాన్స్, కోవిడ్ నిబంధనలు విస్మరించారన్నారు. రాజ్యసభకు నిజంగా అది బ్యాడ్ డే అన్నారు. కొందరు సభ్యులు వెల్‌లోకి దూసుకువచ్చారని, డిప్యూటీ చైర్మన్‌పై పేపర్లు, రూల్ బుక్‌ను విసిసిరనట్లు చైర్మన్ వెంకయ్య తెలిపారు. బెంచ్‌లపై డ్యాన్సులు చేయడం, పేపర్లు విసిరేయడం రాజ్యాంగ విరుద్ధమని, ఇదేమైనా పార్లమెంటరీ మర్యాదనా అని తరువాయి 2లో..

# రైతుల శ్రేయస్సు కోసమే ఆ బిల్లులు

### ప్రధాని నరేంద్ర మోదీ



దిల్లీ : దేశ రైతుల శ్రేయస్సు కోసమే కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ సంబంధిత బిల్లులను తీసుకువచ్చిందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఆయా బిల్లులు పార్లమెం టులో ఆమోదం పొందిన సందర్భంగా ఆయన దేశ రైతులకు తరువాయి 2లో..

### యుద్ధనౌకలపై హెలీకాప్టర్లు నడపనున్న

# మహిళా అధికారిణులు



న్యూఢిల్లీ: భారత యద్ధనౌకలలో ఇద్దరు మహిళా నేవీ అధికారిణిలను నియమించారు. సబ్ లెఫ్టినెంట్ కుముదిని త్యాగి, సబ్ లెఫ్టినెంట్ రితి సింగ్ దీని కోసం ఎంపికయ్యారు. కొచ్చిలోని ఐఎన్ఎస్ గరుడాలో సోమవారం జరిగిన కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ 'వింగ్స్' ప్రధానం చేశారు. యుద్ధ నౌకలలోని హెలీకాప్టర్ల విభాగంలో వైమానిక వ్యూహకర్తలుగా వారు వ్యవహరిస్తారు. యుద్ధ నౌకల్లో మహిళా నేవీ అధికారిణిలను నియమించడం ఇదే తొలిసారి. ఇప్పటి వరకు నౌకా కేంద్రాల్లోని హెలీకాప్టర్లను మహిళా అధికారిణులు నడిపేవారు. ఇప్పుడు తొలిసారిగా యుద్ధ నౌకపై కూడా హెలీకాప్టర్లను సబ్ లెఫ్టినెంట్ కుముదిని త్యాగి, సబ్ లెఫ్టినెంట్ రితి సింగ్ నడపనున్నారు. కొచ్చిలోని ఐఎన్ఎస్ గరుడాలోని ఇండియన్ నేవీ అబ్జర్వర్ కోర్సులో ఉత్తీర్ణులైన 17 మందిలో వీరిద్దరితోపాటు ఇండియన్ కోస్ట్ గార్డ్‌కు చెందిన నలుగురు మహిళా అధికారిణిలు, ముగ్గురు అధికారులు ఉన్నారు.

సోమవారం జరిగిన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రియర్ అడ్మిరల్ ఆంటోనీ జార్జ్, చీఫ్ స్టాఫ్ ఆఫీసర్ (శిక్షణ) గ్రాడ్యుయేటింగ్ అధికారులకు అవార్డులు, సంబంధిత తరువాయి 2లో..

# సింహ వాహనంపై బ్రహ్మాండ నాయకుడు



తిరుపతి: అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుని బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా సాగుతున్నాయి. తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు సోమవారం ఉదయం సింహవాహనంపై యోగ ముద్రంకిత స్వరూపంలో మలయప్పస్వామి భక్తులకు ఏకాంతంగా దర్శనం ఇచ్చారు. సింహం అంటే ముందుగా నరసింహ అవతారమే సాక్షత్కరిస్తుంది.

భక్తుల మదిలో వెంకటాద్రి రాజసింహం మృగరాజుపై యోగముద్రంకిత స్వరూపంతో దర్శనమిచ్చారు.

కాగా ప్రపంచాన్ని గజ గజలాడిస్తున్న కరోనా వ్యాప్తి నేపథ్యంలో తిరుమల చరిత్రలోనే ఏకాంతంగా బ్రహ్మోత్స వాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.

# పెద్దిరెడ్డి, బొత్సకు కీలక శాఖల కేటాయింపు



అమరావతి: పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి కొత్త బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సంక్షేమ పథకాల అమలు తీరు, పాలనలో విప్లవాత్మక సంస్కరణలకు నాందిపలికిన గ్రామ సచివాలయ, వాలంటీర్ల శాఖను ఆయనకు కేటాయించింది. అదే విధంగా వార్డు సచివాలయాలు, వాలంటీర్ల శాఖను పురపాలక శాఖ మంత్రి బొత్స తరువాయి 2లో..




# వైద్యాన్ని హక్కుగా ప్రజలకు అందించాలి

### రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని



శ్రీకాకుళం : రాష్ట్రంలోని ఏ ఒక్క పేద వ్యక్తి వైద్యం అందక మరణించకూడదని, వైద్యాన్ని హక్కుగా, ఆరోగ్య భద్రతగా ప్రజలకు అందించాలనేది తమ ప్రభుత్వ ఆలోచన అని, అందులో భాగంగానే మారుమూల గ్రామాల్లో, గిరిజన ప్రాంతాల్లో మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను నిర్మించనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్ ( నాని ) స్పష్టం చేసారు. జిల్లా పర్యటనలో భాగంగా సీతంపేట ఐ.టి.డి.ఏ ప్రాంతంలో నూతనంగా నిర్మించనున్న మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి స్థల పరిశీలన కార్యక్రమం సోమవారం జరిగింది. అందులో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు రెవిన్యూ,స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పాముల పుష్ప శ్రీవాణి , రాష్ట్ర పశు సంవర్ధక తరువాయి 4లో..

# ఘనంగా "గురజాడ" జయంతి వేడుకలు



విశాఖపట్నం : సామాజిక పరివర్తన కోసం.. కృషి చేసిన.. "మహాకవి"..గురజాడ రచనల ద్వారా సామాజిక పరివర్తన కోసం కృషి చేసిన "మహాకవి" గురజాడ అప్పారావు అని వివేకానంద సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు కొనియాడారు. గురజాడ రచనలు.. సమాజాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడంలో ఎంతో ముఖ్య భూమిక పోషించాయని ఆయన వ్యాఖ్యానించారు. గురజాడ జయంతి సందర్భంగా.. వివేకానంద సంస్థలు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అల్లుమల్లు సోంబాబు, పోలవరం అప్పలకొండ, భవాని, రాణి సాయి, నాగమణి, ఉమాదేవి, సుజాత పాల్గొన్నారు.

### డివిజన్ స్థాయి రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులతో

# సమావేశం ఏర్పాటు చేయాలి

**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్**




విశాఖపట్నం : డివిజన్ స్థాయి రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ అధికారులను ఆదేశించారు. ఎస్.సి., ఎస్.టి., అట్రాసిటీలపై జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సమావేశంను సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఎస్.సి., ఎస్.టి.లపై అట్రాసిటీలపై ఉన్న కేసులు సత్వరమే పూర్తి కావాలన్నారు. డివిజన్ స్థాయిలో సమావేశం ఏర్పాటు చేసి మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. పాడేరు శాసన సభ్యులు కె. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఎస్.సి., ఎస్.టి.లకు సంబంధించి రావలసిన నష్టపరిహారం రాలేదని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఏజన్సీలో అతి తక్కువ కేసులు నమోదౌతున్నప్పటికి వాటిపై సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు. ఒక ఉపాధ్యాయుని పై పై స్థాయి ఉద్యోగి కులం పేరుతో దూషిచారని, దీనికి సత్వరమే న్యాయం చేయాలని కలెక్టర్ ను కోరారు. అరకు శాసన సభ్యులు శెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ ఎస్.సి., ఎస్.టి.లకు సంబంధించి ఉంటున్న కేసులు న్యాయబద్ధంగా ఉన్నవైతేనే చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ మాట్లాడుతూ ఈ సమావేశం తిరిగి అక్టోబర్ లేదా నవంబర్ లో ఉంటుందని, ఈ మధ్యలో ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలన్నారు. కమిటీ సభ్యులు జోసెఫ్ మాట్లాడుతూ గోపాలపట్నంకు సంబంధించి ఒక ప్రిన్సిపల్, ఉద్యోగులకు మధ్య జరిగిన సంఘటన గూర్చి కలెక్టర్ కు వివరించగా దీనిపై స్పందించిన కలెక్టర్ సంబంధిత పోలీసు అధికారిని అడుగగా చార్జ్ షీట్ తయారు చేసినట్లు చెప్పారు. తహసీల్దార్ల కార్యాలయాలకు, పోలీసు స్టేషన్లకు వెళ్లి ఫిర్యాదులు ఇస్తే తీసుకొనేటట్లు ఆదేశాలు జారీ చేయవలసినదిగా కలెక్టర్ ను సభ్యులు మల్లేశ్వరరావు కోరగా సి.పి., ఎస్.పి., తహసీల్దార్లకు లేఖలు పంపాలని జిల్లా రెవెన్యూ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.

ఎస్.సి., ఎస్.టి.లకు ప్రభుత్వం పంపిణీ చేసిన బంజరు భూములకు పట్టాలు పంపిణీ చేయాలని, 20 సంవత్సరాల నుండి సాగు చేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా పరిశీలించి తగు చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు.

ఈ సమావేశంలో శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, జిల్లా ఎస్.పి. కృష్ణారావు, జిల్లా జాయింట్ కలెక్టర్లు ఎం. వేణుగోపాల్ రెడ్డి, పి. అరుణ్ బాబు, గోవిందరావు, జిల్లా రెవెన్యూ అధికారి ఎ. ప్రసాద్, ఆర్డిఓ పెంచల కిషోర్, సాంఘిక సంక్షేమ శాఖ సంయుక్త సంచాలకులు రమణమూర్తి, పోలీసు అధికారులు, తదితర సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# అనాధలకు ఆహార పొట్లాలు పంపిణీ



విశాఖపట్నం : రైల్వేస్టేషన్, ఆర్టీసీ కాంప్లెక్స్, రోడ్లు, ఫుట్ పాత్ లపై జీవనం సాగించే అనాధలకు ఆహార పొట్లాలు పంపిణి మిగులు ఆహారాన్ని సేకరించి అన్నార్తులకు అందజేస్తున్న వివేకానంద సంస్థ 181 రోజులుగా నిర్విరామంగా సేవా కార్యక్రమాలు రైల్వే స్టేషన్, ఆర్టీసీ కాంప్లెక్స్, ఇతర ప్రధాన ప్రధాన కూడళ్లలో.. రోడ్లు, ఫుట్ పాత్ ల పై జీవనం సాగించే.. అనాధలకు.. శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు ఆహార పొట్లాలు అందజేశారు. పలు శుభకార్యాల్లో మిగిలి పోయిన ఆహారాన్ని సేకరించి, అన్నార్తులకు అందజేయడంలో సంస్థ సభ్యులు విశేషంగా శ్రమిస్తున్నారు. సేకరించిన ఆహారాన్ని సంస్థ సభ్యులు వెంటవెంటనే ప్యాక్ చేసి పంపిణీకి సిద్ధం చేస్తున్నారు. సిద్ధమైన ఆహార ప్యాకెట్లను.. పురుష సభ్యులు బైకులు, ఆటోల పై తీసుకువెళ్లి.. రైల్వేస్టేషన్, ఆర్టీసీ కాంప్లెక్స్, జ్ఞానాపురం, వన్టౌన్, పూర్ణ మార్కెట్, కొత్త రోడ్డు తదితర ప్రాంతాల్లో.. రోడ్లపై జీవనం సాగించే అనాధలకు అందజేస్తున్నారు. శుభకార్యాల్లో ఆహార పదార్థాలు మిగిలిపోతే సంస్థ సభ్యులకు తెలియజేయాలని.. అధ్యక్షుడు సూరాడ అప్పారావు విజ్ఞప్తి చేశారు. మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి.. ఆకలితో ఉన్న అనాధలకు, నిరుపేదలకు అందజేస్తామని తెలియజేశారు.

### రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో జరుగుతున్న పరిణామాల పట్ల

# బార్ కౌన్సిల్ మౌనంగా ఉండడం మంచిది కాదు

**న్యాయవాది, బార్ కౌన్సిల్ మెంబర్ బైపా అరుణ్‌కుమార్ ఆవేదన**



విశాఖపట్నం : రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానంలో జరుగుతన్న పరిణామాల పట్ల ఇస్తున్న ఆర్డర్ల పట్ల దేశ వ్యాప్తంగా మేధావుల విస్మయం వ్యక్తం చేస్తూ చర్చ జరుపుతున్న ప్రస్తుత తరుణంలో, ఆంధ్ర ప్రదేశ్ బార్ కౌన్సిల్ సభ్యులుగా మేము మౌనంగా వుండుటం మంచిది కాదని మౌనం వీడవలసిన సమయంలో మౌనంగా వుండటం న్యాయ వ్యవస్థ ప్రతిష్ఠకు, న్యాయ వాదులకు మంచిది కాదు. రాజ్యాంగం ప్రసాదించిన ప్రాధమిక హక్కులను, వాక్ స్వాతంత్ర్యాన్ని ఉన్నత న్యాయ స్థానాలను తమ తీర్పుల ద్వారా వాదించి వేయడం, గాగ్ ఆర్డర్లు యివ్వడం, ఈ విషయమై దేశ వ్యాప్తంగా చర్చ జరగడం ఏ.పి. ఉన్నత న్యాయస్థాన చరిత్రలో మాయని మచ్చ. న్యాయ స్థానాలు దేవాలయాలు అయితే ఆ వ్యవస్థలో పనిచేసి వ్యక్తులుగా మేము వాటి నిరవ్వహణలో జరుగుతున్న లోపాలను తెలియచేయవలసిన బాధ్యత వుంది. పవిత్రమైన దేవాలయంలో దేవుడిని, పూజిస్తూ ఆలయ నిర్వహణ సక్రమంగా జరిగేటట్లు చూడవలసిన బాధ్యత భక్తులకు వుంది. దేవుడి మీద వున్న భక్తితో పూజారుల నిర్వహణ సమీక్షంచకుండా ఎలా వుండగలదు. ప్రభుత్వం క్షక్ష పూరితంగా వ్యవహరిస్తే, అక్రమంగా కేసులు బనాయిస్తే న్యాయ వ్యవస్థ ద్వారా రక్షణ పొందాలి. ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై నష్ట పరిహారం కూడా కోరవచ్చు, కాని అసలు కేసు గురించి చర్చించకూడదు. యఫ్.ఐ.ఆర్. పబ్లిక్ డాక్యుమెంట్ అయినప్పటికి, ఆ డాక్యుమెంటు చూడకూడదని కోర్టు ఉత్తర్వులు జారీ చేయడం (రైట్ టు నో) తెలుసుకొనే హక్కు కాలరాయడం. ప్రవేటు, పొలిటకల్, పర్సనల్, గొడవలను పిల్ గా స్వీకరించడం, ఎవరి ప్రయోజనాల పరిరక్షణకు ? న్యాయం జరుగుటకు కోర్టు, జరగినట్లు కనబడవలసిన బాధ్యత వుంది. ఇక్కడ జరుగుతున్న పనితీరును సుప్రీం కోర్టుకు ప్రసిడెంట్ ఆఫ్ ది బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా దృష్టికి తీసుకు వెళుతున్నాము. గత సంవత్సరము కాలంగా హైకోర్టులో గౌరవ అడ్వకేట్ జనరల్ పట్ల, ప్రభుత్వ న్యాయవాదుల పట్ల, స్టాండింగ్ కౌన్సిల్ పట్ల వ్యవహరిస్తున్న తీరు బాధాకరం. హైకోర్టులో ప్రాక్టీస్ చేసే మెజారిటీ న్యాయవాదులు మరియు రాష్ట్రంలో ప్రాక్టీస్ చేసే మెజారిటీ న్యాయవాదులు తెలియచేసిన విషయాలను, న్యాయవ్యవస్థ ప్రతిష్టను కాపాడాలనే ఉద్దేశ్యంతో ఈ రోజు జరుగుతున్న విషయాలను ప్రజలకు వివరిస్తున్నాము.

ప్రస్తుత ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత న్యాయస్థానంలో జరగుతున్న పరిణామాల పట్ల బార్ కౌన్సిల్ చర్చించి భవిష్యత్తు కార్యాచరణ అమలు చేయాలని నిర్ణయించినాము.

# విశాఖ రాజధాని కోసం ప్రాణత్యాగనికి అయినా సిద్ధం

**- యువజన మత్స్యకార సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు వాసుపల్లి జానకిరామ్**



విశాఖపట్నం : గత నాలుగు రోజులుగా పెద్ద ఎత్తున మద్దతు కలుగుతున్న ఉత్తరాంధ్ర ప్రజా ఆకాంక్ష దీక్ష పేరుతో వాసు పల్లి జానకిరామ్ చేపట్టిన ఆమరణ నిరాహారదీక్షకు విశాఖపట్నం నగర సమన్వయ కర్తలు మళ్ల విజయ ప్రసాద్ మరియు కే కే రాజు దీక్షా శిబిరం వద్ద మద్దతు తెలిపి అనంతరం నిమ్మరసం తాగించి నిరాహార దీక్షను విరమింపజేశారు

ఉత్తరాంధ్ర అభివృద్ధి, వలసలు నిర్మూలన, ఉద్దానం సమస్య, ఉత్తరాంధ్ర నిరుద్యోగం వంటి సమస్యలను ప్రధాన అంశాలు గా చేపట్టిన ఈ దీక్షలో జానకిరామ్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం అవసరమైతే పెద్ద ఎత్తున ఉత్తరాంధ్ర యువత ప్రాణ త్యాగానికి అయినా సిద్ధంగా ఉంటామని అన్నారు ఇచ్చిన మాట ప్రకారం ఉత్తరాంధ్ర అభివృద్ధి కి కట్టుబడి విశాఖ కేంద్రంగా పరిపాలనా రాజధాని తీసుకురావడం కోసం ఉద్యమాలు పురిటి గడ్డ అయిన ఉత్తరాంధ్ర ప్రజలు మరోసారి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడానికి సైతం సిద్ధంగా ఉంటాము అని అన్నారు పశ్చిమ మరియు ఉత్తర నియోజగ వర్గ సమన్వయ కర్తలు మళ్ల విజయ ప్రసాద్, కే కే రాజు లు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర పై విషం కక్కుతూ ఎన్ని కుట్రలు పన్నినా వాటిని తిప్పికొట్టడానికి ఉత్తరాంధ్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు ఇప్పటికైనా చ%శీ%ద్రబాబు నాయుడు జూమ్ యాప్ ద్వారా మరియు తన సొంత మీడియాను వాడుకుని విశాఖ పై చేస్తున్న దుష్ప్రచారాం మానుకుని ఉత్తరాంధ్ర ప్రజల మనోబిష్టన్ని గౌరావించక పోవడం వలన ఇప్పటికే మీ పార్టీకి చెందిన ఒక్కో ఎమ్మెల్యే చేజరిపోవడం చూసి అయినా బుద్ధి తచ్చుకుని ప్రజా క్షత్రంలో ఓడిపోయిన నువ్వు ప్రజల అభీష్టం మేరకు నడుచుకోవాలి అని హితం పలికారు ఈ కార్యక్రమంలో సురపతి నర్సింగ్, వసుపల్లి రాము, మేరుగు ఏళ్లాజి, వసుపల్లి

అప్పారావు, వాసుపల్లి నర్సింగ్, మాజీ కార్పొటర్లు, వార్డు అభ్యర్థులు, వార్డు ప్రెసిడెంట్స్,అనుబంధ సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, యువత తో పాటు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు

మొదటి పేజీ తరువాయి

## పోలీసులను సేవకులుగా గుర్తించాలి

సౌకర్యం కూడా ఉంది. ఈ యాప్‌లో మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా 12 మాడ్యూల్స్‌తో మహిళల కు రక్షణగా, తోడు నీడగా అన్ని వేళల్లో పోలీసులు తమకు రక్షణ ఉన్నారు అనే భావనతో వారిలో ఆత్మస్థైర్యాన్ని కల్పించే విధంగా ఈ యాప్ సేవలను అందిస్తుంది.

తాడేపల్లిలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఎం వైఎస్ జగన్‌తో పాటు డీజీపీ గౌతవ్ సవాంగ్ ముఖ్య పోలీసు అధికారులు పాల్గొన్నారు. యాప్ విశిష్టతను సీఎంకు వివరించారు. ఈ యాప్ ద్వారా పోలీసు వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు నాంది పలకనుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. డిజిటలైజేషన్ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు ఈ పోలీస్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పంతో ఈ యాప్‌ను రూపొందించినట్లు డీజీపీ తెలిపారు.

డీజీపీ గౌతమ్ సవాంగ్ మాట్లాడుతూ.. 'రాష్ట్రంలోని మహిళలకు అన్ని సందర్భాలలో అందుబాటులో ఉండే విధంగా అత్యంత ఆధునిక టెక్నాలజీ తో ప్రవేశ పెట్టిన దిశ మొబైల్ అప్లికేషన్ (ఎస్ఓఎస్) స్వల్ప వ్యవధి లోనే పదకొండు లక్షల మంది డౌన్ లోడ్ చేసుకున్నారు. 568 మంది నుంచి ఫిర్యాదులు స్వీకరించగా 117 ఎఫ్ఐఆర్‌లను నమోదు చేసి చర్యలు తీసుకున్నాము. ఆపదలో ఉన్న మహిళలకు తక్షణమే పరిష్కరించటం కోసం ఇప్పటికే సైబర్ మిత్ర ప్రత్యేక వాట్సాప్ నెంబర్ 9121211100 మరియు ఫేస్ బుక్ పేజ్ అందుబాటులో ఉంది. ఇప్పటివరకు 1,850 పిటిషన్ లు అందగా 309 యఫ్.ఐ.ఆర్ లు నమోదు చేసి చర్యలు తీసుకున్నాము. సైబర్ నేరాలను నియంత్రించేందుకు అత్యాధునిక టెక్నాలజీతో సైబర్‌ల్యాబ్స్‌ను అందుబాటులోకి తెచ్చాము. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ కు వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యం.అత్యంత వెనుకబడిన ప్రాంతాల్లో కూడా రిమోట్ ఏరియా కమ్యూనికేషన్ ఎన్‌హాన్స్‌మెంట్ వెహికల్స్ (రేస్) విధానం అందుబాటులో ఉంద'న్నారు.

**నిరంతర నిఘా కోసం డ్రోన్‌ల నుండి ప్రత్యక్ష ప్రసారం.**

అన్ని పోలీసు స్టేషన్లకు మొబైల్ ఫింగర్ ప్రింట్ స్కానర్ పరికరాలు .ఇప్పటికే అందుబాటులో బాడీవోర్న్ కెమెరాల లైవ్ స్ట్రీమింగ్ (BWC) పరికరాలు.

స్వల్ప సమయంలో అత్యంత వెనుకబడిన ప్రాంతానికి చేరుకునే విధంగా ఇప్పటికే 3500 వాహనాలను జీపీఎస్ పరికరాలు & స్మార్ట్‌ఫోన్‌లతో అనుసంధానం

సాంకేతిక పరిజ్ఞాన వినియోగంలో జాతీయ స్థాయిలో ఆంధ్ర ప్రదేశ్ పోలీస్ శాఖ ఈ సంవత్సరం ఇప్పటికే 37 అవార్డులను దక్కించుకుంది. ఇప్పటికే అందుబాటులో బాడీవోర్న్ కెమెరాల లైవ్ స్ట్రీమింగ్ (BWC) పరికరాలు.

పోలీస్ స్టేషన్, జైళ్లు మరియు గణనలు (ఐసిఎస్) ఇంటిగ్రేషన్. డిజిటల్ కమ్యూనికేషన్ ఎక్విప్‌మెంట్ (డిజిటల్ మొబైల్ రేడియో రిపీటర్లు మరియు మ్యాన్‌ప్యాక్‌లు) ఆరు విభాగాల్లో ఏపీ పోలీస్ సేవ యాప్ 87 రకాల సేవలు

**భద్రతలు..**

- నేరాలు, వేధింపులపై ఫిర్యాదులు , ఎఫ్ఐఆర్ స్థితిగతులు, డౌన్‌లోడ్ , దొంగతనం ఫిర్యాదులు/ రికవరీలు, తప్పిపోయిన కేసులు /దొరికిన వారు/గుర్తు తెలియని మృతదేహాలు , అరెస్టుల వివరాలు, వాహనాల వివరాలు

**ఎన్‌ఫోర్స్‌మెంట్ సేవలు..**

ఇంటి పర్యవేక్షణ(లాక్‌మానిటరింగ్ సర్వీసు(ఎల్ఎంఎస్) ,బీట్), ఈ-చలానా స్టేటస్

**పబ్లిక్ సేవలు..**

నేరాలపై ఫిర్యాదులు , సేవలకు సంబంధించిన దరఖాస్తులు, ఎన్‌వోసీ, వెరిఫికేషన్లు
లైసెన్సులు, అనుమతులు, పాస్‌పోర్ట్ వెరిఫికేషన్

**రహదారి భద్రత..**

బ్లాక్ స్పాట్లు, యాక్సిడెంట్ మ్యాపింగ్ , రహదారి భద్రత గుర్తులు , బ్లడ్ బ్యాంకులు, డయాలసిస్ కేంద్రాలు, ఆసుపత్రులు, మందుల దుకాణాల వివరాలు

**ప్రజా సమాచారం..**

పోలీస్ డిక్షనరీ, సమీపంలోని పోలీస్‌స్టేషన్ , టోల్‌ఫ్రీ నంబర్లు , వెబ్‌సైట్ల వివరాలు
న్యాయ సమాచారం, ఎమర్జెన్సీ కాంటాక్ట్ నంబర్లు

## 8 మంది రాజ్యసభ ఎంపీలపై సస్పెన్షన్

ఆయన నిలదీశారు. ఓ దశలో డెరిక్ ఓబ్రెయిన్‌పై వెంకయ్య ఫైర్ అయ్యారు. సభ నుంచి బయటకు వెళ్లిపోవాలంటూ ఆదేశించారు. ఆదివారం రోజున మార్షల్స్ రాకుంటే.. డిప్యూటీ చైర్మన్‌పై విపక్ష సభ్యులు దాడి చేసేవారన్నారు. మనమే సాధారణ ప్రజలకు నిబంధనల గురించి వివరిస్తుంటామని, మనమే ఆ నిబంధనలను పాటించకుంటే ఎలా అన్నారు. డిప్యూటీ చైర్మన్‌ను భౌతికంగా బెదిరించారన్నారు.

అయితే డిప్యూటీ చైర్మన్‌పై విపక్ష సభ్యులు ప్రవేశపెట్టిన తీర్మానం చెల్లదుని వెంకయ్య ప్రకటించారు. 90 సీ నిబంధన ప్రకారం డిప్యూటీ చైర్మన్‌పై నోటీసు ఇవ్వడానికి 14 రోజుల గడువు ఇవ్వాలని, ప్రతిపక్షనేతతో పాటు ఇతర సభ్యులు ఇచ్చిన నోటీసులు చెల్లదు అని చైర్మన్ వెంకయ్య తెలిపారు. దీంతో విపక్ష సభ్యులు ఇచ్చిన అవిశ్వాస తీర్మానం నోటీసులు సరైన రీతిలో లేదని తిరస్కరించారు. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి మురళీధరన్.. 8 మంది సభ్యులను సభ నుంచి వారం పాటు సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సెషన్ మొత్తం వారిపై వేటు వేస్తున్నట్లు తెలిపారు. డిప్యూటీ చైర్మన్‌పై రూల్ బుక్ విసిరిన డెరిక్ ఓబ్రెయిన్‌తో పాటు 8 మంది విపక్ష సభ్యులపై సస్పెషన్ విధించారు. డెరిక్ ఓబ్రెయిన్, సంజయ్ సింగ్, రాజీవ్ సతావ్, కేకే రాజేశ్, సయ్యిద్ నజీర్ హుస్సేన్, రిపున్ బోరా, డోలా సేన్, ఇలమారం కరీమ్‌లు ఆ జాబితాలో ఉన్నారు.

## రైతుల శ్రేయస్సు కోసమే ఆ బిల్లులు

శుభాకాంక్షలు తెలిపారు. బిహార్‌లో శాసన సభ ఎన్నికలు సమీపిస్తుండటంతో 'ఇంటింటికీ ఫైబర్' సహా పలు ప్రాజెక్టులను మోదీ ఆన్‌లైన్ ద్వారా ప్రారంభించారు. అనంతరం దేశ రైతులను ఉద్దేశించి వఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. రైతులు తమ ఉత్పత్తులను దేశంలో ఎక్కడైన స్వేచ్ఛగా అమ్ముకునేందుకు ఈ బిల్లులు ఉపకరిస్తాయి. వ్యవసాయ మార్కెట్లకు ఈ బిల్లులు ఏ మాత్రం వ్యతిరేకం కాదు. ప్రస్తుత తరుణంలో వాటి అవసరం ఉంది. రైతుల శ్రేయస్సు కోసమే ప్రభుత్వం ఈ సంస్కరణలను చేపట్టింది. రైతులు తమ ఉత్పత్తులకు ఎక్కడైతే అధిక లాభం వస్తుందని భావిస్తారో అక్కడే వెళ్లి స్వేచ్ఛగా అమ్ముకోవచ్చు. అంతేకాకుండా ఈ బిల్లుల ద్వారా కనీస మద్దతు ధర వ్యవస్థకు ఏ ప్రమాదం ఉండదు. కనీస మద్దతు ధర వ్యవస్థ యథాతథంగా కొనసాగుతుందని రైతులకు హామీ ఇస్తున్నా'అని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన రెండు వ్యవసాయ సంబంధిత బిల్లులు ఆదివారం ప్రతిపక్షాల ఆందోళన మధ్య రాజ్యసభలో మూజువాణి ఓటుతో ఆమోదం పొందిన విషయం తెలిసిందే.

## పెద్దిరెడ్డి, బొత్సకు కీలక శాఖల కేటాయింపు

సత్యనారాయణకు కేటాయించింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 166 అధికరణలో గల క్లాజ్(3), ఏపీ ప్రభుత్వ బిజినెస్ రూల్స్ ఆరులోని సబ్ రూల్(1) ప్రకారం ఆంధ్రప్రదేశ్ గవర్నర్, గ్రామ/వార్డు వాలంటీర్లు, గ్రామ సచివాలయాలు/ వార్డు సచివాలయాల శాఖకు సంబంధించి ఈ మేరకు శాఖలు కేటాయించినట్లు తెలిపింది.

### యుద్ధనౌకలపై హెలీకాప్టర్లు నడపనున్న మహిళా అధికారిణులు

పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రియర్ అడ్మిరల్ ఆంటోనీ జార్జ్ గ్రాడ్యుయేషన్ గ్రాడ్యుయేట్ అధికారులను అభినందించారు. మహిళలకు హెలికాప్టర్ ఆపరేషన్లలో తొలిసారి శిక్షణ ఇవ్వడం ఒక మైలురాయి వంటిదని అన్నారు. భారత నావికాదళంలో ముందుండే యుద్ధనౌకలలో మహిళలను మోహరించడానికి మార్గం సుగమం చేస్తుందని ఆయన అన్నారు.

# భారత్ మాల్దీవుల మధ్య నేరుగా సరుకు రవాణా

**- భారత్ మాల్దీవుల దౌత్య సంబంధాల మధ్య మరో మైలురాయి - కేంద్ర నౌకాయాన శాఖ మంత్రి మాండవ్య**



విశాఖపట్నం : భారత్ మాల్దీవుల మధ్య నేరుగా సరుకు రవాణా చేసేందుకు వీలుగా ferry సేవలను కేంద్ర నౌకాయాన శాఖ మంత్రి మన్సుక్ మాండవీయ, మాల్దీవుల పౌర విమానయాన మంత్రి ఇష్ హాట్ నహుల లు ఆన్లైన్ లో ప్రారంభించారు. తొలివిడతగా ట్యుటికోరిన్ నుంచి కొచ్చి పోర్టుకు అక్కడి ఖుల్ హు దు ఫ్ఫుషి పోర్ట్, అక్కడి నుంచి మాలే పోర్టు చేరుకునే విధంగా గా 200సరుకును నౌకా ద్వారా పంపారు. ఈ సరుకు ఈ నెల 29 న మాలేకు చేరుకోనుంది. ఈ ఫెర్రీ సర్వీసును షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తోంది నెలలో రెండుసార్లు ఈ మార్గం ద్వారా కార్గో రవాణా జరుగుతుంది. ఈ సందర్భంగా కేంద్ర నౌకాయాన శాఖ మంత్రి ఇ మనిషి మాండవీయ మాట్లాడుతూ రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు ఇది మరో మైలురాయి అని అన్నారు. ఈ కార్గో సర్వీస్ ద్వారా రెండు దేశాల మధ్య సంబంధాలు మరింత దృఢంగా తయారవుతాయి ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు ప్రజల మధ్య సత్సంబంధాలు ఏర్పడతాయని తద్వారా ద్వైపాక్షిక వాణిజ్యం మెరుగుపడుతుందని ఆయన అన్నారు.

# మహాకవి గురజాడకు ఘన నివాళి



విశాఖపట్నం : మహాకవి గురజాడ 158 వ జయంతి సందర్భంగా, విఎంఆర్డిఏ గురజాడ కళాక్షేత్రం (ఓపెన్ ఆడిటోరియం) వద్దనున్న గురజాడ అప్పారావు విగ్రహానికి పూలమాల గావించి నివాళులర్పించిన మెట్రోపాలిటన్ కమీషనర్ పి. కోటేశ్వరరావు, I.A.S., మరియు అదనపు కమిషనర్ మనజిర్ జీలానీ సామూన్ I.A.S.,. గురజాడ అప్పారావు జయంతిని పురస్కరించుకొని, నాటి సమాజం లో దురాచారాలను రూపు మాపడం కోసం కవిత్వాన్ని బలమైన ఆయుధంగా నమ్మిన సంఘ సంస్కర్త అని మరియు ఎందరో కవులకు మార్గదర్శకమై , యువతిలో దేశభక్తి ని నింపుతూ మానవతా వదులుగా మలిచిన రచయిత గురజాడ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వి.ఎం. ఆర్.డి.ఏ కార్యదర్శి గణేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సోమా శేఖర్ , ప్లానింగ్ అధికారులు , అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్ మరియు విఎంఆర్డిఏ సిబ్బంది పాల్గొన్నారు.

# సబ్బవరం మండలంలో ఎమ్మెల్యే అధీప్‌రాజ్ పర్యటన



సబ్బవరం : పెందుర్తి ఎమ్మెల్యే సబ్బవరం మండలంలో పర్యటించి రైతు భరోసా కేంద్రాలకు శంకుస్థాపన చేశారు. ఆయన పర్యటనలో గుల్లెపల్లి, బోదువలస, ఏల్లుప్పి, తవ్వవాణిపాలెం గ్రామాలలో రైతు భరోసా కేంద్రాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.నారాయణమూర్తి తుంపలా అప్పారావు, బోకం అప్పలనాయుడు, ఎస్.శ్రీనివాసరావు ఎంపీటీసీ భైలపూడి రామారావు, బోకం రాము నాయుడు, పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'పట్టాసి ఫౌండేషన్' ద్వారా 100 మంది చిన్నారులకు బట్టలు పంపిణీ



అరకులోయ : అరకులోయ మండలం ఇరగాయి పంచాయతీలో గల పీటీజీ గ్రామమైన వల్ది పనసలో ఆదివారం నాడు స్థానిక పట్టాసి ఫౌండేషన్ ద్వారా 100 మంది నిరుపేద చిన్నారులకు క్రొత్త బట్టలను ఆదివారం నాడు అందించారు.విశాఖ మన్యం ఆదివాసీ ప్రాంతాల్లో కరోనా మహమ్మారి వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో కరోనా మహమ్మారి గురించి గిరిజనులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. కరోనా వ్యాధి రాకుండా గ్రామాల్లో ప్రజలు ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలో ఈ కార్యక్రమం భాగంగా వివరించడం జరిగింది. అలాగే ఇటువంటి సేవా కార్యక్రమాలపై మా పట్టాసి ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుకు వుంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో పట్టాసి ఫౌండేషన్ ప్రతినిధులు పట్టాసి.చలపతిరావు,సునీల్ కుమార్, జగ్జీవన్‌రావు, త్రినాధరావు, చందు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గ్రామస్తులు ఈ కార్యక్రమం జరగడం ద్వారా ఆనందాన్ని వ్యక్తపరిచి ''పట్టాసి ఫౌండేషన్ ''ప్రతినిధులకు చిన్నారుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రతినిధుల్ని చిన్నారుల తల్లిదండ్రులు ఆశీర్వదించారు.

## అందుబాటులో ఎరువులు

నాతవరం : ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అవసరమైన 40 టన్నులకు పైగా ఎరువులు అందుబాటులో ఉన్నట్లు పికెగూడెం పిఎసిఎస్ పర్సన్ ఇన్‌చార్జ్ అచ్చెర్ల వరహాలబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈ ఏడాది రైతులకు ఖరీఫ్ సీజన్‌కు సకాలంలో ఎరువులు అందిస్తున్నామన్నారు. రైతుల డిమాండ్ మేరకు రైతులకు అవసరమైన 30 టన్నుల యూరియా 10 టన్నుల పొటాష్ గొడౌన్‌లో సిద్ధంగా ఉందన్నారు. పిఎసిఎస్ పరిధిలోని రైతులు వీటిని తీసుకువెళ్లాలన్నారు.

# టీడీపీ నుండి వైసీపీ లోకి 200 మంది చేరిక



సబ్బవరం : మండలంలో కేంద్రంలో ఉన్న సీతా రామకల్యాణమండపంలో ఆదివారము వైసీపీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పెందుర్తి శాసనసభ్యులు అదీప్ రాజ్ పాల్గొన్నారు. సమావేశంలో 200 మంది టీడీపీ నుండి వైసీపీ లోకి గవరజగయ్యపాలెం నుండి చేరారు వారిని పెందుర్తి శాసనసభ్యులు అధీప్ రాజ్ కండువా కప్పి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని వారిని కోరారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని వారిని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎస్.నారాయణ మూర్తి తుంపలా అప్పారావు, ఇందలి వెంకటరమణ, బొప్పా నాగరాజు,రాపేటి రాము, బొకం రాము నాయుడు, ఉగ్గినగంగునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం

## - ఆన్‌లైన్ తరగతులు పటిష్టంగా నిర్వహించండి : వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వవిద్యాలయం డిగ్రీ చివరి సెమిస్టర్ పరీక్షలను సెప్టెంబరు 28 నుంచి అక్టోబరు 9వ తేదీ వరకు నిర్వహణకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేసామని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం పాలక మండలి సమావేశ మందిరం నుంచి ఆన్‌లైన్‌లో ఏయూ అనుబంధ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలలో పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలన్నారు. విద్యార్థుల వెంట పారదర్శకంగా ఉండే మంచి నీళ్ల సీసాను అనుమతించాలని సూచించారు. అనారోగ్య లక్షణాలతో ఉన్న విద్యార్థులకు వేరుగా పరీక్షల నిర్వహణకు వీలుగా పరీక్ష కేంద్రాలలో ప్రత్యేక గదులను ముందుగానే ఏర్పాటు చేసుకోవా లన్నారు. పరీక్షల నిర్వహణపై ప్రిన్సిపాల్స్‌కు పలు సూచనలు చేశారు.

**ఆన్‌లైన్ తరగతులు పటిష్టంగా నిర్వహించాలి...**

వర్సిటీ పరిధిలో డిగ్రీ మూడవ, ఐదవ సెమిస్టర్ విద్యార్థులకు ఆన్‌లైన్ తరగతులను పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. కళాశాలల యాజమాన్యాలు దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

ప్రస్తుత సిలబస్‌కు అనుగుణంగా తరగతుల నిర్వహణ జరగాలన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య జి.వి రవీంద్ర బాబు, ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.శ్రీనివాస రావు, పి.రాజేంద్ర కర్మాకర్, ఆర్.శివ ప్రసాద్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్.వి సుధాకర్ రెడ్డి, జె.ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పాలిసెట్-2020కు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలి

భీమునిపట్నం : పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాలకు ఈనెల 27న నిర్వహించనున్న పాలిసెట్-2020 పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఈనెల 17 నుంచి ఆన్‌లైన్‌లో polycetap.nic.in వెబ్ సైట్ నుంచి కొత్త హాల్ టికెట్లు మరియు ఆరోగ్యానికి సంబంధించిన కోవిడ్-19 సెల్ఫ్ డిక్లరేషన్ డౌన్లోడ్ చేసుకుని పరీక్షకేంద్రము లో సమర్పించవలసిందిగా భీమిలి ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ పి.వి. శ్రీనివాసరావు తెలిపారు. కొత్త హాల్ టిక్కెట్లలో సూచించిన పరీక్ష కేంద్రంలోనే పరీక్ష రాయల్సి ఉంటుందనీ అన్నారు. ఈ నెల 27న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ పరీక్ష జరుగుతుందని, విద్యార్థులు పరీక్ష రోజున ఉదయం 9.00 గంటలకే రిపోర్టు చేయాలని, థర్మల్ స్క్రీనింగ్ పరీక్ష ఉంటుందని, ప్రతి విద్యార్థి మాస్క్ లను తప్పనిసరిగా ధరించాలని అన్నారు. కొవిడ్ లక్షణాలున్న విద్యార్థులకు ప్రత్యేక ఐసొలేషన్ గదిలో పరీక్షలు వ్రాయుటకు అనుమతిస్తామనీ చెప్పారు. భీమునిపట్నంలో బాలికలకు సెయింట్ ఆన్స్ ఎయిడెడ్ హైస్కూల్, గవర్నమెంట్ జూరినియర్ కళాశాల, బాలురకు ది క్టేడర్ స్కూల్స్ దొరతోటనందు ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఎ.ఎం.జి రెసిడెన్షియల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ పేరుని ది కేడర్ స్కూల్స్ గా మార్చినట్టు ఆయన చెప్పారు.

# డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని నిర్వహించిన జాయింట్ డైరెక్టర్ (అమృత్) విజయభారతి



విశాఖపట్నం, సెప్టెంబర్-21:- జి.వి.ఎం.సి. ప్రధాన కార్యాలయం సమావేశపు మందిరం నుండి డయల్ యువర్ కమిషనర్ ప్రోగ్రామును జాయింట్ డైరెక్టర్ (అమృత్) విజయ భారతి, టోల్ ఫ్రీ నం. 1800-4250-0009 ద్వారా ఉదయం 10.00 గం. నుండి నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఫోన్ ద్వారా ప్రజలనుండి విజ్ఞప్తులు స్వీకరించారు. స్వీకరించిన విజ్ఞప్తులను స్వయంగా పరిష్కరించి తగు నివేదిక వెంటనే సమర్పించు నిమిత్తం ఆయా విభాగాల అధికారులను/జోనల్ కమిషనర్లకు పంపించారు. ఇందులో 2వ జోనుకు సంబంధించి 08, 3వ జోనుకు సంబంధించి 03, 4వ జోనుకు సంబంధించి 01, 5వ జోనుకు సంబంధించి 02, 6వ జోనుకు సంబంధించి 03, మొత్తము 17 ఫిర్యాదులు ఫోను ద్వారా స్వీకరించారు.

ఈ ఫిర్యాదు లను పరిశీలించిన కమీషనర్ డా. జి. సృజన ప్రధాన కార్యా లయ విభాగపు ఉన్నతా ధికారులతోను, జోనల్ కమిషనర్లతోను మాట్లాడుతూ డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులు 03 రోజులలో పరిష్కరించేందుకు గాను తగు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.



**31వ వార్డు క్రిష్ణా గార్డెన్స్ లో ఉన్న శ్రీశ్రీశ్రీ దుర్గా దేవి ఆలయం వద్ద అమ్మ వారికి అంబలి ప్రసాదం ను దేవాలయం గౌరవ అధ్యక్షులు, సాయి పూజా ఫౌండేషన్ ఛైర్మన్, వార్డు మాజీ కార్పొరేటర్ వానపల్లి రవికుమార్ సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొని, లోకకళ్యాణం కోసం, కరోనా వల్ల ప్రజలకు ఇబ్బందులు రాకుండా రక్షణగా అమ్మ వారు ఉండాలని ప్రార్ధిస్తూ... అనంతరం అంబలి ప్రసాదం భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కార్యదర్శి సారిపల్లి మహేష్, దేవాలయం ట్రెజరర్ ముగడ శ్రీనివాస్, నాని, శ్రీనివాసరావు, రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.**

# ముని శ్రీరామకృష్ణ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు



విశాఖపట్నం : భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన సప్తాహం లో భాగంగా సోమవారం విజయనగరంలోని దాసన్న పేట, నవాబుపేట లోని పలు వీధులలో బీజేపీ నాయకులు ముని శ్రీరామకృష్ణ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు, శ్రమదాన కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా పేదలకు పండ్లును, నిత్యావసర సరుకులను, శ్రమ దాన కార్యక్రమంలో రోడ్లు, పార్కు ను శుభ్రపరచడం జరిగింది. ఈ స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో సేవా సప్తాహం కన్వీనర్ కుసుమంచి సుబ్బారావు, 6,7 వార్డ్ అభ్యర్థులు గోలగాన రమేష్, గువ్వల చరణ్ ప్రసాద్, రాజేష్ తదితరులు తూర్పు మండల అధ్యక్షులు కొండల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# మంగమారిపేట బీచ్ లో స్నానానికి దిగి మృతి చెందిన ఇద్దరు చిన్నారులు



భీమునిపట్నం: భీమునిపట్నం మండలం, మంగమారిపేట బీచ్‌లో స్నానానికి దిగి ఇద్దరు చిన్నా రులు మృతిచెందారు. పోలీసులు కథనం ప్రకారం మంగమారిపేట గ్రామానికి చెందిన వాసుపల్లి యశ్వంత్ కుమార్(13)దౌలపల్లి అజిత్ కుమార్(15)లు స్నానానికి దిగి కెరటాల తాకిడి కి కొట్టుకు పోయి మృతి చెందారు. మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భీమునిపట్నం సి.ఐ శ్రీనివాస్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆల్ ఇండియా లెవెల్ యోగా పోటీలలో ఏడవ స్థానంలో నిలిచిన చోడవరం పతంజలి యోగ కేంద్రం విద్యార్థి



జాతీయ స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన లయవర్ధన్

చోడవరం : గత నెల తెలంగాణ రాష్ట్రంలో డ్రీమ్ యోగ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆల్ ఇండియా లెవెల్ ఆన్లైన్ యోగాసన ఫోటో కాంటెస్ట్ పోటీలలో చోడవరం పతంజలి యోగ కేంద్రం విద్యార్థి గొంతులో లయ వర్ధన్ ఏడో స్థానంలో నిలిచినట్లు పతంజలి యోగ కేంద్రం గురుదేవ్ పుల్లేటి సతీష్ సోమవారం తెలిపారు.8 ఏళ్ళ వయసునుండి 35 ఏళ్ల కేటగిరి లో 200 మందితో లయ వర్ధన్ పోటీలో నిలచి 7 వ స్థానం సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన లయ వర్ధన్ యోగా గురువు సతీష్, తదితరులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# కొడాలి నాని పై పోలీసులకు ఫిర్యాదు చేసిన బీజేపీ నాయకులు



సింహాచలం : వైసీపీ ఎమ్మెల్యే కొడాలి నాని పై బీజేపీ నాయకులు సోమవారం గోపాలపట్నం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఇటీవల హిందూ దేవాలయాల పై దాడులు సంఘటనలు పై వక మీడియా కి ఇచ్చిన ఇంటర్వ్యూలో సంఘటనల పై ఆయన స్పందించిన తీరు హిందూ మనో భావాలను చులకన గా ఉందంటూ బాధ్యతాయుతమైన ఎమ్మెల్యే పదవిలో ఉండి ఆవిధంగా మాట్లాడటం బాధ్యతా రాహిత్యం గా ఉందంటూ కనుక కొడాలి నాని పై 295 ,295 ఏ,153 ఏ సెక్షన్ల క్రింద కేస్ నమోదు చేయాలని బీజే వై ఎమ్ జోనల్ ఇంఛార్జి పేరి శ్రావణ్ కుమార్ పోలీసులకు పిర్యాదు చేశారు.

ఈ కార్యక్రమంలో 93వ వార్డు భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి ఆతీ సత్య ప్రసాద్ గారు భారతీయ జనతా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## బూర్గుల రామకృష్ణారావు సంపూర్ణ మానవుడు

ఇస్లామిక్ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ పరిపలన సాగించాలనకునే నిజాంపై ఆయన పోరాడారు. కానీ అదే సమయంలో ముస్లింలు అందరికీ ఆయన ఆప్తమిత్రునిగా నిలిచారు. ఆయనకు లౌకికవాదం అంటే అమితమైన ఇష్టం. కానీ ఆ విషయంలో ఎలాంటి హంగామా చేసేవారు కాదు. ఆయన డ్రాయింగ్ రూం పాతకాలం నాటి హైదరాబాద్ రాజ్యవ్యవస్థకు అద్దం పట్టే సాంస్కృతిక సంగ్రహాలయంలా ఉండేది. ఫెజ్ టోపీల మౌల్వీలు, గడ్డాలు పెంచిన ముల్లాలు, తలపాగాలు ధరించిన పండిట్లు, మహామహోపాధ్యాయులు అక్కడ నిత్యం కనిపించేవారు. మరోవైపు అరకొరగా కాంగ్రెస్ కార్యకర్తలు, టెరిలిన్ ధరించిన ఆధునిక యువకులు తమ కార్యక్రమాలకు ఆయనను ఆహ్వానించేదుకు వచ్చేవారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఆయన మూడుతరాల మధ్య వారధిలా నిలివారు.

జాం పరిపాలన అంతరించిన తర్వాత హైదరాబాద్ రాష్ట్ర తొలిముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ బూర్గుల రామకృష్ణారావుతో పీవీకి ప్రత్యేక అనుబంధం ఉండేది. బూర్గుల ఎవరు ఏది అడిగినా కాదనేవారు కాదు. తన దగ్గరకు ఏదైనా అసాధ్యమైన పనిమీద వస్తే ఒక్కమాటతో వెళ్లగొట్టకుండా అవతలి వన్యక్తి చెప్పేది సాంతం ఓపికగా వినేవారు. దీనివల్ల ఇతర ముఖ్య విషయాలకు ఆయన ఖర్చు చేయాల్సిన సమయం చేజారీపోయేది. కానీ ఆయన తీరు అంతే.

తన విస్తృత కుటుంబానికి ఆయన ప్రేమను పంచే కుటుంబ పెద్ద. తన దయతో, విశాల హృదయంతో ఆయన ఎక్కడున్నా కుటుంబ పెద్దలాగే వ్యవహరించేవారు. అన్నిటికీ ఆలస్యంగా వస్తారు అనే ముద్ర తనమీద పడినా ఆయన పట్టించుకునేవారు కాదు. ఆయన వచ్చి తనదైన శైలిలో 'లేడీస్ అండ్ జెంటిల్మన్ ఎప్పటిలాగే ఆలస్యంగా వచ్చాను' అంటూ మొదలుపెట్టే ఉపన్యాసం వినేందుకు సభికులు ఓపికగా, అభిమానంతో ఆప్యాయంగా వేచిఉండేవారు.

బూర్గుల కుటుంబంలో ఎన్నో విషాదాలు చోటుచేసుకున్నాయి. అనేక పరిస్థితులు ఆయనను సంఘర్షణల్లోకి దింపాయి. ఆయన వ్యక్తిగత, రాజకీయ జీవితం ఎప్పుడూ సాఫీగా సాగలేదు. అయినా ఆయన మానసిక సమతూకం ఎన్నడూ కోల్పోలేదు. విజయాన్ని చూసి ఆయన గర్వం పడలేదు, పరాజయం వల్ల కృంగిపోలేదు. మిత్రులు దారుణమైన ద్రోహాలకు పాల్పడినప్పుడు, శత్రువులు కుటిల పన్నాగాలతో బాధించినప్పుడు ఆయన నోటి నుంచి కేవలం 'ఇదంతా ఆటలో భాగమే..' అనే మాటలు వచ్చేవి.

డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు దివంగతులైనప్పుడు మిత్రులు సంతాపసభ ఏర్పాటు చేసి నన్ను మాట్లాడాల్సిందిగా ఆహ్వానించారు. నేను సజల నయనాలతో మృదువుగా తోసిపుచ్చాను.ప్రస్తుత వ్యాసాన్ని రాసేందుకు ఉపక్రమించినప్పుడు కూడా అలాంటి సందిగ్ధ స్థితికి లోనయ్యాను. ఆలోచనను ఆవేదన పూర్తిగా కమ్మేసింది. నా మనసులో అనేక సంఘటనలు, పరిస్థితులకు సంబంధించిన జ్ఞాపకాలు తుపానులా చెలరేగుతూ ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఆ ఒరవడిలో ఎటూతేల్చుకోలేక పోతున్నాను. అందువల్ల ఈ దిగువ వాక్యాల్లో ఆయన గురించిన విషయాలను చెదురుముదురుగానే వ్యక్తం చేయగలనని అనిపిస్తున్నది..

సమాజంతో తమ సంబంధాల గురించి చాలామంది తమకు తెలిసిన దానికంటే ఎక్కువ చేసి చెప్పుకోవడం పరిపాటి. అందరూ నేనంటే నేనే అనే తరహాలో ఇదే పని చేస్తారు కనుక ఎవరికీ సరైన స్థానం లభించదు. దీనివల్ల ఎవరికీ ఏమీ ఒరుగదు. ఈ దోరణికి రామకృష్ణారావు ఒక అరుదైన మినహాయింపుగా నిలుస్తారు. ఆయన కృతకంగా ఏదీ చూపించలేదు. చివరికి వినమ్రత కూడా. తానేమిటో అలాగే ఉన్నారు. ఇంచుక తక్కువా కాదు, ఎక్కువా కాదు.

ఆయన కొద్దిగా పొట్టి. అది ఆయనను నలుగురిలో ప్రముఖంగా కనిపించకుండా చేసేదని కొందరంటారు. ఇంతకన్నా సత్యదూరమైన విషయం ఇంకోటి ఉండదు. మధ్యస్థాయి ఎత్తుతో, సగటు శరీరనిర్మాణంతో ఆయన అందరిలోనూ తనదైన ప్రత్యేకతతో విరాజిల్లేవారు. తన ఎత్తు గురించిన జోకులను ఆయనే చెప్పి నవ్వేవారు. ప్రొఫెసర్ గాల్‌బ్రేత్ తన అసాధారణమైన ఎత్తుగురించి హాస్యంగా మాట్లాడినట్టుగానే.

బేగంపేట విమానాశ్రయంలో సౌదీ రాజు ఇబ్న్‌సౌద్‌కు దండ వేయాల్సి వచ్చిన సందర్భం గురించి చెప్పుకుంటారు. ఆయన ఎత్తు ఆయన ప్రాముఖ్యతలోకి రావడంపై ఎలాంటి ప్రబావం చూపలేదు. ఇది పూర్తి అసందర్భమైన విషయం. అసలు ప్రముఖంగా కనిపించాలని ఆయన అనుకుంటే కదా.


# వైద్యాన్ని హక్కుగా ప్రజలకు అందించాలి





**మొదటి పేజీ తరువాయి**

శాఖ మంత్రి డా. సీదిరి అప్పలరాజుతో కలిసి గిరిజన ప్రాంత పరిధిలోని పాలకొండ ఏరియా ఆసుపత్రి వద్ద నున్న 3.91 ఏకరాల స్థలాన్ని, సీతంపేట సామాజిక ఆసుపత్రి వద్ద గల 6.00 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో మంత్రి ఆళ్ల నాని మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వైద్య ,ఆరోగ్య వ్యవస్థ భ్రష్టు పట్టిపోయిందని, భ్రష్టు పట్టిన ఆరోగ్య వ్యవస్థను సమూలంగా మార్పులు చేయాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. భ్రష్టు పట్టిన వ్యవస్థను గాడిలో పెట్టడమే కాకుండా రాష్ట్ర వైద్య ఆరోగ్య వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసి సమూలమైనటువంటి మార్పులు తెచ్చి రాష్ట్ర ప్రజలందరికీ వైద్యాన్ని ఒక హక్కుగా, ఆరోగ్యభద్రతగా అందించాలనేది తమ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. రాష్ట్రంలో ఏ ఒక్క పేద వ్యక్తి కూడా సరైన వైద్యం అందక మరణించకూడదని, ఆ కారణంగా పేదవాడి కుటుంబం రోడ్డున పడకూడదన్న ఒక పవిత్రమైన ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి కొన్ని వేల కోట్ల రూపాయల నిధులతో రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలు , ఏజన్సీ ప్రాంతాల్లో సూపర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ను ఏర్పాటుచేసి నగరాలు, పట్టణాలతో సమానంగా అభివృద్ధి చేయాలని సంకల్పించినట్లు మంత్రి తెలిపారు. అందులో భాగంగా మారుమూల గ్రామాలతో పాటు గిరిజన ప్రాంతాల్లో కూడా కొత్తగా వైద్య కళాశాలలు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను ఏర్పాటుచేయాలనే లక్ష్యంతో ముందుకువెళ్తున్నట్లు చెప్పారు. స్వాతంత్ర్యానికి ముందు గతంలో ఎన్నడూ




ఏర్పాటుచేయని విధంగా రాష్ట్రంలో కొత్తగా 16 మెడికల్ కాలేజీలు, 16 మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లను మారుమూల ప్రాంతాల్లో నిర్మించనున్నామని అన్నారు. వీటితో పాటు కొండల్లో, గుట్టల్లో సాంప్రదాయంగా నివశించే గిరిజనులకు సరైన సమయంలో వైద్యం అందించి, వారి ప్రాణాలకు కూడా ప్రభుత్వం హామీ ఇవ్వాలనే సంకల్పంతో రాష్ట్రంలో ఉన్న 6 ఐటిడిఏ ప్రాంతాల్లో కూడా మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ లను నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు. వర్షాకాలంలో అనేకమంది గిరిజనులు వైద్యం అందక చనిపోతున్నారని, ఈ ఆసుపత్రుల నిర్మాణంతో ఏజన్సీ , మారుమూల గిరిజన ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్నదే తమ ప్రయత్నమని చెప్పారు. పాలకొండ, సీతంపేట ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద నున్న ఖాళీస్థలాల్లో సూపర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణానికి అనుకూలంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ జె.నివాస్ ప్రభుత్వానికి నివేదిక అందించారని, వాటిని పరిశీలించేందుకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రులు ధర్మాన కృష్ణదాస్, పాముల పుష్పశ్రీవాణిలతో కలిసి గిరిజన ప్రాంత పరిధిలో పాలకొండ, సీతంపేట ప్రాంతాలను పర్యటించడం జరిగిందని చెప్పారు. ఈ రెండు ప్రాంతాలు సూపర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణానికి అనుకూలంగానే ఉన్నాయని, హాస్పిటల్స్ పరిశీలనకు సంబంధించిన నివేదికను సీఎంకు అందిస్తామని, గిరిజనులకు అర్ధరాత్రి అయిన వైద్యం అందేలా ఆలోచన చేసి పాలకొండ లేదా సీతంపేట ప్రాంతంలో ఆసుపత్రి నిర్మాణం చేపడతామని మంత్రి స్పష్టం చేసారు. జిల్లాలోని 386 సబ్ సెంటర్లను కొత్తగా ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైందని, పేదలకు నాణ్యమైన వైద్యం అందడం హక్కుగా కల్పిస్తామని చెప్పారు. రిమ్స్ ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసే కార్యక్రమం త్వరలో ప్రారంభమవుతుందని, ఈ విధంగా శ్రీకాకుళం జిల్లాలో రెట్టింపు శ్రద్ధతో ఆరోగ్యవ్యవస్థను పటిష్టం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీతంపేట ఎం.పి.డి.ఓ కార్యాలయానికి విచ్చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రులకు మరియు రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి పోలీసులు నుండి గౌరవ వందనం స్వీకరించారు.

ఈ పర్యటన కార్యక్రమంలో పాల్గొన్న పాలకొండ , రాజాం శాసనసభ్యులు విశ్వాసరాయి కళావతి, కంబాల జోగులు, డి.సి.సి.బి ఛైర్మన్ పాలవలస విక్రాంత్, దువ్వాడ శ్రీనివాస్, మామిడి శ్రీకాంత్, జిల్లా కలెక్టర్ జె.నివాస్, ఐ.టి.డి.ఏ ప్రాజెక్ట్ అధికారి సిహెచ్.శ్రీధర్, ఆర్.డి.ఓ టి.వి.ఎస్.జి.కుమార్, రిమ్స్ సూపరింటెండెంట్ డా. ఏ.కృష్ణవేణి, డి.ఎం.హెచ్.ఓ డా.ఎం.అనూరాధ, డి.సి.హెచ్.ఎస్ జిల్లా సమన్వయకర్త డా.బొడ్డేపల్లి సూర్యారావు, నగర పంచాయతీ కమీషనర్ బి.ఎం.శివప్రసాద్, పాలకొండ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.జె.రవీంద్ర కుమార్, సీతంపేట సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డా.ఎన్.శేషగిరిరావు, పాలకొండ మండల తహసీల్దార్ ఎం.రాజశేఖరం, ఎం.పి.డి.ఓ జె.ఆనందరావు, సీతంపేట మండల తహశీల్ధారు పి.సోమేశ్వర్, ఎం.పి.డి.ఓ వై.ఉమామహేశ్వరరావు, పాలకొండ మండల సర్వేయర్ పి.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ సీపీఎం పార్టీ నిరసన కార్యక్రమం



అనంతగిరి : అరకు లోయ నియోజకవర్గం, డుంబ్రిగుడమండలంలో సీపీఎం కేంద్రకమిటి పిలుపుమేరకు కేంద్రంలో అధికారంలోని ఉన్న బీజేపీ ప్రభుత్వం నిన్న రాజ్యసభలో ప్రజా స్వామ్యాన్ని హత్యచేస్తూ వ్యవసాయ బిల్లును రాజ్యాసభలో ఆమోదించడాన్నీ వ్యతిరేకిస్తూ సోమవారం సీపీఎం సాగర పంచాయతీ శాఖ అధ్యర్యంలో నిరసన కార్యక్రమము చేయడమైనది. ఈకార్యక్రమంలో సీపీఎం డుంబ్రిగుడ మండలకమిటి సభ్యుడు టి.సూర్యనారాయణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతులకు ఉరితాళ్ళుగా మరే వ్యవసాయ బిల్లును దేశవ్యాప్తంగా రైతులు,రైతుసంగలు, ప్రతిపక్షాలు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్నపట్టించుకోకుండ మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవసాయ రంగం,వ్యవసాయ మార్కెట్,నిత్యావసర వస్తు వులు నియంత్రణ ఎత్తివేసి తదితర వ్యవసాయ సంబంధించి అన్నిరకాల రాయితీలు,ప్రభుత్వ నియంత్రణ ఎత్తివేస్తు అంబానీ,ఆదాని, రిలయన్స్, వాల్మార్ట్ తదితర బడా వ్యాపారస్తులకు లాభం సేస్తూ వ్యవసాయ బిల్లు రాజ్యసభలో ఆమోదించడాన్ని సీపీఎం తీవ్రంగా వ్యతిరేస్తుందిలి లిదేశరైతులకు ఆంధ్రరాష్ట్ర రైతులకు అన్యాయం చేస్తున్న వ్యవసాయ బిల్లును రాష్ట్రంలోని వైఎస్ఆర్ తెలుగుదేశం పార్టీలు రాజ్యసభలో ని మద్దతు ఇవ్వడం రైతులకు తీవ్రంగా అన్యాయం చేయడమే పార్లమెంట్ సమావేశాల్లో జీవో నెం.3 రక్షణకు కేంద్రం, రాష్ట్రప్రభుత్వలు జోక్యం చేసుకుని జీవో న 3 రక్షణకు చట్టబద్ధత కల్పించాలని, గిరిజన ఎంపీలు పార్లమెంట్ లో ఒత్తిడి చెయ్యాలని సీపీఎం డిమాండ్ చేస్తుందిలి లికరోన లాక్ డౌన్లో నష్టపోతున్నా ఆదాయపన్ను పరిధిలో రాని ప్రతికుటుంబానికి నెలకు 7500 రూ ఇవ్వాలని,నెలకు ప్రతిమనిషికి 10 కెజిల బియ్యం ఇవ్వాలని,ప్రతి పేద కుటుంబానికి 200 రోజులు ఉపాధిహామీ పనులు కల్పించాలని సీపీఎం డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో చెడ్డారమేష్,కొర్రరాజేశ్, వంతల సంతోష్, కామేశ్వర్రావు పాల్గొన్నారు.

## పెద్దూరు నుండి భావించవలసి పాతకోట, రేగంరోడ్డు అవకతవకలు పై విచారణ జరిపించాలని కోరుతూ గిరిజన సంఘం ఎంపిడిఓ, తహసీల్దార్ కార్యాలయాలలో ధర్నా



అనంతగిరి : అనంతగిరి మండలం పరిధిలో గల అనంతగిరి పంచాయతీ అనంతగిరి పెద్దురు నుండి మాలీంగవలస. పాతకోట. రేగం రోడ్డు నిర్మాణం అవకతవకలు అవినీతి నిధులు స్వాహా పై విచారణ జరిపించాలని గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో తహసీల్దార్ కార్యాలయంలో ధర్నా చేయడం జరిగింది. అనంతగిరి నుండి పాతకోట రేగం రోడ్డు 2017 18 సంవత్సరంలో 2 కోట్ల రూపాయల తో చాంక్షన్ అయింది.

రోడ్డు అరకొరగా చేసి నిధులు జె. ఇ. అప్పలనాయుడు కాంట్రాక్టర్లు నిధులు స్వాహా విషయంపై విచారణ జరిపించాలని వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని అనంతగిరి ఎంపీడీవో నగేష్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

ఈకార్యక్రమంలో అనంతగిరి మాజీ ఎంపీటీసీ దీసరి గంగరాజు. చిట్టం. సింహాద్రి. చిట్టం. భీమరాజు. సోమేల.ధర్మనాయుడు పాంగి. నగేష్. వి. శంకరరావు మరియు గిరిజనులు పాల్గొన్నారు.

# ప్రజా సేవలో విశ్వతనీయత కలిగిన వ్యక్తి – మరో ఆంధ్ర 'జాతిరత్నం' తెన్నేటి విశ్వనాథం

## తెన్నేటి విశ్వనాథం 126వ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన సనపల వరప్రసాద్



మాధవధార : ప్రజా సేవలో విశ్వతనీయత కలిగిన వ్యక్తి తెన్నేటి.విశ్వనాధం అని 50వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి సనపల వరప్రసాద్ అన్నారు.తెన్నేటి విశ్వనాధం 126వ జయంతి సందర్భంగా స్థానిక తెన్నేటి విశ్వనాధం సంక్షేమ సంఘము,తెన్నేటి నగర్ గ్రామస్తుల సమక్షంలో సనపల.వరప్రసాద్ ఆయన చేతుల మీదుగా విశ్వనాధం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి విశ్వనాధం జన్మదిన వేడుకలు ఎన్నో సంవత్సరాలుగా రాజకీయలకు అతీతంగా ఇక్కడ నిర్వహిస్తున్నామని మిఠాయిలు పంపిణి చేసారు.ఈ సందర్భంగా 30మంది పేద మహిళలకు ఆయన సొంత నిధులతో ఏర్పాటు చేసిన చీరలు పంపిణి చేసారు.ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ తెన్నేటి విశ్వనాధం విశాఖపట్నానికి చెందిన రాజకీయ నాయకుడు, స్వాతంత్ర్యపోరాట యోధుడు,మాజీ న్యాయ,దేవాదాయ,రెవిన్యూ శాఖామంత్రిగా పని చేశారని, విశాఖ ఉక్కు కర్మాగారం నెలకొల్పటములో ప్రధాన పాత్ర వహించిన వ్యక్తి తెన్నేటి విశ్వనాధం అని అన్నారు.తెన్నేటి విశ్వనాధం విశాఖపట్నం జిల్లా లక్కవరం గ్రామంలో 1895 వ సంవత్సరం సెప్టెంబర్ 21న జన్మించి 1979 నవంబర్ 10వ తేదీన మరణించారని అన్నారు.తెన్నేటి విశ్వనాధం తనకున్న ఆస్తులను పేద ప్రజలకు పంచిపెట్టిన మహోన్నత వ్యక్తి అని అన్నారు.ప్రస్తుతం తెన్నేటి నగర్ గ్రామంలో నివాసం ఉంటున్న నివాస స్థలం కూడా తెన్నేటి విశ్వనాధం పంచిపెట్టిన స్థలం అని గుర్తు చేశారు. మహాత్మా గాంధీచే ప్రభావితుడై స్వాతంత్ర్యోద్యమములో చేరి ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొన్నారు. స్వాతంత్ర్యోద్యమ కాలములో ఐదు సార్లు జైలుకు వెళ్లాడు.1937, 1951లో మద్రాసు శాసనసభలో ప్రతిపక్ష నాయకునిగా కూడా పనిచేశారు.విశ్వనాధం విశాఖపట్నం జిల్లా అభివృద్ధికి చెప్పుకోదగ్గ కృషి చేశారు. ఈయన కాఫీ బోర్డు ప్రెసిడెంటుగా ఉన్న రోజులలోనే అరకు లోయలో కాఫీ తోటలు వేయించటం మొదలు పెట్టడం జరిగింది.ఈ సేవని దృష్టిలో పెట్టుకుని విశాఖపట్నం పురజనులు వారి పురపాలక సంఘం భవనానికి "తెన్నేటి భవన్" అనీ పేరు పెట్టారని అన్నారు.భారతీయ తపాలా శాఖ తెన్నేటి విశ్వనాథం స్మృత్యర్థం 2004 నవంబర్ 10వ తేదీన ఐదు రూపాయల తపాళా బిళ్లను కూడ విడుదల చేశారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదాన్ని ప్రజలలోకి తీసుకొని వెళ్ళటమే కాకుండా విశాఖపట్టణానికి ఆ ఆధునిక కర్మాగారం రావటానికి కృషి చేసిన మహానుభావుడు తెన్నేటి విశ్వనాథం. జమీందారి విధానాలపై చట్టం, భూసంస్కరణల చట్టం ఇటువంటివి ఎన్నో ఈ మహనీయుని కృషి వల్లనే వెలుగు చూసాయి అని అన్నారు.తనకంటూ ఏమీ మిగిల్చుకోకుండా, ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపి విశాఖ కు ఉక్కు కర్మాగారాన్ని తెచ్చిన ఈ 'ఉక్కుమనిషి'కి, తెలుగుతల్లి ముద్దుబిడ్డకు నా నీరాజనాలు!అంటూ తెన్నేటి.విశ్వనాధం



కు సనపల.వరప్రసాద్ నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సంఘము సభ్యులు మాట్లాడుతూ వరప్రసాద్ తెన్నేటి నగర్ కు చేసిన సేవలు ఎనలేనివని,వరప్రసాద్ కృషి ద్వారా పార్క్ అభివృద్ధి చెందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెన్నేటి.విశ్వనాధం సంఘము అధ్యక్షులు నంబాళ్ల.ఈశ్వరరావు, పప్పల.రామచంద్రరావు, సనపల. సత్యనారాయణ,ఎస్.టి.వి రమణ మూర్తి, సనపల.విజయ్, కంచరాన. వరదరాజు, పూజారి.ఉదయ్ కుమార్,సనపల. రామచంద్రరావు, కర్రి. రాజేష్, రామరాజ్యం, నిర్మల,మాధవధార మహిళ క్లబ్ సభ్యులు ఇందిరా దేవి,మాధవి,శేష మని, కీర్తి.పట్నాయక్, సనపల.భాను ప్రకాష్, మణిదీప్,బొడ్డేపల్లి. పాపారావు,గోపాల్,కుమార్,నాగరాజు,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకులు ఆధ్వర్యంలో సేవాసప్తహం



భీమునిపట్నం : బీజేపీ పార్టీ అధ్యక్షుడు లయన్ డాక్టర్ సత్తరవు వాయునందనరావు ఆధ్వర్యంలో సేవా సప్తాహం వారోత్సవాలు లో భాగంగా ఆఖరిరోజు భీమిలి మండలం నేరెళ్ళ వలస లో ఉన్న వికలాంగుల కాలనీ లో సుమారు 50 మందికి బిస్కెట్స్, రస్కులు, పండ్లు ఇచ్చారు. అదేవిధంగా బీజేపీ నాయకులు శ్రీనివాసరావు ఆర్థిక సాయంతో నిడిగట్టు లోని సద్గురు సాయి సేవా ఆశ్రమంలో వృద్దులకు అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి కి, భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర బిజెపి జనరల్ సెక్రెటరీ లోకుల గాంధీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరాడ శంకర్రావు, నగర ఎస్‌సి మోర్చా ఉపాధ్యక్షులు కోడూరు సంజీవ రావు, రెండవ వార్డ్ బిజేపి నాయ్నుకురాలు గనివాడ పార్వతి, మూడవ వార్డు నాయకులు రాజ్ పురోహిత్ కుమార్, ముమ్మడిశెట్టి సునీల్, పి.రాజేంద్రప్రసాద్, కె. రాజారావు, పి.భరత్ కుమార్, వి.సాయినాథ్, కె.శ్రీనివాసరావు, తేజ, సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు. అలాగే మూడవ వార్డు బిజెపి- జనసేన కార్పొరేటర్ అభ్యర్థి కంటుభుక్త సునీత ఆధ్వర్యంలో గాడువీధిలో ఉన్న బిజెపి కార్యాలయంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను ఇకనుంచి వాడమని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల కో ఆర్డినేటర్ కంటుభుక్త రామానాయుడు, మూడవవార్డు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వయంభు విఘ్నేశ్వర ఆలయంలో
# భక్తిశ్రద్ధలతో లక్ష్మీ గణపతి హెూమం

చోడవరం : పట్టణంలోని స్వయంభూ విగ్నేశ్వర ఆలయంలో అధిక ఆశ్వయుజ శుద్ధ చవితి సందర్భంగా సోమవారం లక్ష్మీ గణపతి హెూమ పూజ కార్య క్రమాన్ని సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతిరావు ఆధ్వర్యంలో హెూమ పూజ నిర్వహించి, అనంతరం కార్య సిద్ధి విఘ్నేశ్వర స్వామి వారికి విశేష పూజలు, అర్చనలు నిర్వహించారు.

వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.



స్వయంభు విఘ్నేశ్వర ఆలయం లో హెూమ పూజ నిర్వహిస్తున్న ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతిరావు

# సచివాలయ పరీక్షలకు రెండవరోజు 69.5శాతం హాజరు



విశాఖపట్నం : సచివాలయాల్లో నియామకాలకు రెండవ దఫా రాత పరీక్షలు సోమవారం 54 కేంద్రాలలో 69.5 శాతం అభ్యర్థులు హాజరయ్యారు. సోమవారం పరీక్షలకు 30,243 మంది హాజరు కావలసి వుండగా 20,897 మంది హాజరుకాగా, 9344 మంది హాజరుకా లేదు. ఉదయం పరీక్షలకు 19036 మందికి 12 952మంది (68 శాతం) హాజరవగా 6084 మంది హాజరు కాలేదు. మధ్యాహ్నం పరీక్షలకు 11,207 మందికి 7945 మంది (71 శాతం) హాజరవగా 3260 మంది హాజరు కాలేదు. పరీక్షకు హాజరైన అభ్యర్థులలో ఒకరు ఐసొలేషన్ గదిలో రాత పరీక్షకు హాజరయ్యారు.

# బాలుడిని నిర్భంధించిన వ్యక్తికి రిమాండ్ ..

కంచరపాలెం : తన షాప్‌లో దొంగతనానికి పాల్పడ్డాడంటూ ఆరోపిస్తూ బాలుడిని నిబంధించిన వ్యక్తి ని ఎయిర్ పోర్ట్ జోన్ పోలీసు లు అదుపులోకి తీసుకొని రిమాండు కు తరిలించారు. ఘటనకు సంబందించి ఎయిర్ పోర్ట్ జోన్ ఎస్ .ఐ విజయ్ కుమార్ తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. బుచ్చిరాజు పాలెం ప్రాంతానికి చెందిన చెతన్య కుమార్ ( 36 ) బుచ్చిరాజు పాలెం ప్రధాన రహదారి వద్ద 'ఫిష్' అక్వేరియం షాప్ నిర్వహిస్తున్నాడు. ఈక్రమంలో శనివారం ఉదయం అతడి షాప్ వద్ద ఆడుకుంటున్న నాగ సందీప్ (8) ని షాప్ నిర్వహకుడు తన షాప్ లో నిర్బంధించాడు. విషయం తెలుసుకున్న బాలుడి తల్లి చిత్తూరు గంగా భవానీ షాప్ నిర్వాహకుడిని తన బాలుడుడిని ఎందుకు నిర్బంధించారని ప్రశ్నించింది

ఈ క్రమంలో ఇరువురిమధ్య వాగ్వాదం చోటుచేసుకోవడంతో ఆమే చైల్డ్ లైన్ ప్రతినిధులకు ఫిర్యాదు చేసింది. దీంతో చైల్డ్ లైన్ ప్రతినిథులు ఎయిర్ పోర్టు జోన్ పోలీసు లకు సమాచార మివ్వడంతో అక్కడికి చేరుకున్న పోలీసు లు షాప్ నిర్వహకుడు చెతన్య కుమార్ ని అదువులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. అతడిపై విచారణ జరిపిన పోలీసు లు సోమవారం అతడి కి కోవిడ్ పరిక్షలు నిర్వహించి అనంతరం రిమాండుకు తరలించారు.



# అనుచిత వ్యాఖ్యలు చేసిన కొడాలి నాని పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



గాజువాక : హిందువులు మనోభావాలు దెబ్బతినే విదంగా మాట్లాడిని రాష్ట్ర మంత్రి కొడాలి నాని పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని గాజువాక బీజేపి ఇంచార్జ్ కర్ణం రెడ్డి నర్సింగరావు డిమాండ్ చేశారు.

ఈ మేరకు ఆయనకు మంచి బుద్దిని ప్రసాదించాలని శ్రీ ఆంజనేయ స్వామి పాదాల వద్ద వినతి పత్రంపెట్టి, పూజలు చేసి అనంతరం గాజువాక పోలీసులకు బీ.జే.పి గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు, సిరసపల్లి నూకరాజు, బాటా శ్రీను, వర్రి లలిత, రోహిణి, రమనమ్మ, తదితరులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా హిందువుల మనోభావాలు దెబ్బతినేవిదంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి కొడాలి నానిపై భారతీయ శిక్షాస్మృతి లోని 295, 295, మరియు 153 సెక్షన్ల క్రింద కేసునమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

# అధికారుల సిఫార్సుల మేరకే పురుగుల మందులు వాడాలి

## వేములపూడి లో డాక్టర్ వైఎస్ఆర్ పొలంబడి కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్



నర్సీపట్నం : రైతులందరూ అధికారుల, శాస్త్రవేత్తలు సిఫార్సుల మేరకే పురుగుల మందులు వినియోగించుకోవాలని అనకాపల్లి వ్యవసాయ శాఖ వనరుల కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ కే శ్రీనివాస్ రైతులకు సూచించారు. మండలంలోని వేములపూడి లోని చిరప కృష్ణమ్మ పొలంలో డాక్టర్ వైయస్ఆర్ పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు.

సుమారు నలభై మంది రైతులను సమీకరించి వారికి అవగాహన కల్పించారు. శత్రు పురుగులు తోపాటు మిత్ర పురుగులు చనిపోకుండా ఉండా లంటే అధికారుల సూచనలు తప్పనిసరి అన్నారు.

పొలంలో పిలకలు ఆకులు కత్తిరింపు వల్ల పొలానికి నష్టం ఉండదు అన్నారు.ప్రీ బ్యాలెట్ టెస్ట్ ను నిర్వహించారు. జెడ్‌బి యన్‌యఫ్ అధికారులు రమణమ్మ, అప్పారావు, చిన్నారావు సేంద్రీయ వ్యవసాయం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం వ్యవసాయ శాఖ అధికారి డి.అప్పారావు వేములపూడి సచివాలయ వెటర్నరీ అసి స్టెంట్ త్రినాధ్, విఏఏ చంద్రిక, నాయుడు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# మత సామరస్యము - జాతీయ సమైక్యత " అను అంశంపై చిత్ర లేఖన పోటీలు

భీమునిపట్నం : ఆదర్శ్ హిందీ ప్రేమీమండలి భీమిలి శాఖ వ్యవస్థాపక అధ్యక్షులు కె.ఎస్.ఆర్.కృష్ణారావు ఆధ్వర్యంలో 71వ జాతీయ హిందీ దివస్ పక్షోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆదర్శ్ హిందీ ప్రేమీమండలి అధ్యక్షులు గంటా నూకరాజు ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థిని విద్యార్థుల చేత " మత సామర్స్యము - జాతీయ సమైక్యత " అను అంశంపై జరుగు చిత్ర లేఖనం పోటీలను ప్రారంభించారు. అనంతరం గంటా నూకరాజు మాట్లాడుతూ.. 1918 సంవత్సరంలో మద్రాస్ కేంద్రంగా ఆదర్శ్ హిందీ ప్రేమీమండలిని నాటి స్వాతంత్ర్య సమర యోధులు, మన జాతిపిత మహాత్మాగాంధీ చేతులమీదుగా ప్రారంభించడమైనదని, స్వాతంత్ర్యానంతరం 1949వ సంవత్సరం సెప్టెంబర్ ' 14వ తేదీన హిందీని జాతీయ రాజభాషగా పార్లమెంట్ సాక్షిగా ఆమోదం పొందిందని, అప్పటినుండి ప్రతీ సంవత్సరం సెప్టెంబర్ 14వ తేదీన జాతీయ హిందీ దివస్ కార్యక్రమం దేశ వ్యాప్తంగా జరుపుకోవడం భారతీయుల ఆనవాయితీ అని చెప్పారు. దేశంలో ఉండే ప్రతీ ఒక్కరూ హిందీని నేర్చుకోవాలని, జాతీయ భాష అయిన హిందీ ద్వారా ఎన్నో ఉపాధి అవకాశాలు, ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, దేశంలో ఎక్కువ రాష్ట్రాలు హిందీని మాట్లాడటం వలన హిందీ యొక్క ప్రాముఖ్యత ఉందని తెలిపారు. వ్యవస్థాపక చైర్మన్ కె.ఎస్.ఆర్. కృష్ణారావు మాట్లాడుతూ..ముగింపు కార్యక్రమం ఈనెల 29వ తేదీన జరుగుతుందని, ఉత్తీర్ణులైన విద్యార్శిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో హేండ్ వాష్ డే కార్యక్రమం

విశాఖపట్నం : పోషణ మాసోత్సవంలో భాగంగా అర్బన్-2 ప్రాజెక్టు మద్దిలపాలెం సెక్టార్‌లో గల మద్దిలపాలెం-3 అంగన్‌వాడీ కేంద్రంలో హేండ్ వాష్ డే నిర్వహించడం జరిగింది. అర్బన్-2 సీడీపీవో కె.ఎల్.ఆర్.కె.కుమారి ఆదేశాలు మేరకు సూపర్‌వైజర్ ఆర్.రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్త ఎస్.లీలావతి హేండ్ వాష్ డే నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో చేతులు శుభ్రం చేసుకోవడంలో లాభాలు గురించి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ ఎం.వరలక్ష్మి, తల్లులు, పిల్లలు, అంగన్‌వాడీ హెల్పర్ ఆర్.అపర్ణ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి సంక్షేమం వైకాపాతోనే సాధ్యం



సత్కరిస్తున్న దృశ్యం

గాజువాక: అభివృద్ధి సంక్షేమం వైకాపాతోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే, విశాఖ పశ్చిమ వైకాపా కన్వీనర్ మళ్ళా విజయప్రసాద్ స్పష్టంచేశారు. సోమవారం జీవీఎంసీ 58 వార్డు గుల్లలపాలెం శ్రీహరిపురం ప్రధాన రహదారి నిర్మాణ పనులను డాక్టర్ మళ్ళ విజయ ప్రసాద్ పరిశీలించారు. పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధికి సంక్షేమానికి అనేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఏదురువని పాలెంలోని రోడ్లు కాలువలు, ములగాడ గ్రామంలో రోడ్లు మరియు కాలవలు పిలకవానిపాలెంలోని సామాజిక భవనం అదే విధముగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. అనంతరం డాక్టర్ మళ్ళా విజయప్రసాద్ ను వార్డు అధ్యక్షులు ఘనంగా సన్మానిం చడం జరిగింది. వార్డు అధ్యక్షులు పులివెందుల కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వార్డు వైఎస్ఆర్సీపీ అభ్యర్థి లావణ్య, బద్రినాథ్, పొట్టిమూర్తి, నాగేశ్వర రావు, బల్ల లక్ష్మణ్, దాడి సత్యనారాయణ, పీవీ సురేష్ ,పుర్రె సురేష్, సత్యనారాయణ రెడ్డి, రమణి, వేణు, పెద్దాడ రమణ, ముకుంద, సోమరాజు, సాల్మన్ రాజు సుబ్బలక్ష్మి, ఎల్లారావు, రామారావు, పాల్గొన్నారు.

## యరాడా గంగవరం కొండ ప్రాంతంలో
# తాడి సీతాఫలం, మామిడి, సపోటా విత్తనాలు నాటిన యువత



ఫొటో.నెం.03ఏ. విత్తనాలు నాటుతున్న యువత

గాజువాక : యారాడ, గంగవరం కొండ మీద, యారాడ సముద్రం తీరంలో గుజ్జారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సుమారు 8000 తాటి, సీతాఫలం, మామిడి, సపోటా, చింత విత్తనాలు స్థానిక యువత నాటారు.

సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో యువత మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా ఈ విత్తనాలను నాటమన్నారు. తాటి వితనములు 80% నుండి 90% ఫలితాలు ఇస్తున్నందున ఈసారి తాటి కి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో చంటి, ప్రసాద్, ప్రదీప్, అనిల్, చిన్నారావు, వెంకటేశ్, ముత్యాలు, రాకేష్, ప్రవీణ్,శేఖర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్ల పై దాడి చేస్తే దిక్కెవరు అంటూ ప్రశ్న

## వైఎస్ఆర్సీపీ నాయకులు స్పందించాలని వేడుకుంటున్న మండల నాయకత్వం



నర్సీపట్నం : వాలంటీర్ పై దాడి చేస్తున్న నాయకులను కట్టడి చేయకపోతే తమకు దిక్కెవరు అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు విశాఖ జిల్లా నర్సీపట్నం నియోజకవర్గం గొలుగొండ మండలం కొత్త మల్లంపేట సచివాలయం పరిధిలోని సుర్ల. శివ అనే గ్రామ వాలంటీర్. గత సంవత్సరం గా విధులు నిర్వహిస్తున్నారు. ఇతను కరోనా ను జయించి మళ్ళీ విధుల్లో కొనసాగుతున్నాడు. గ్రామానికి చెందిన జమీల అనే వ్యక్తి ఇతని విధులకు ఆటంకం కలిగిస్తూ, బహిరంగంగా అవమానిస్తున్నారని, సచివాలయ మహిళా పోలీసులకు ఫిర్యాదు చేశారు. అక్కడి నుండి ఫిర్యాదు గొలుగొండ పోలీస్ స్టేషన్కు చేరింది. పోలీసులు సచివాలయం కి వెళ్లి విచారణ చేపట్టారు, జమీలు అనే వ్యక్తి గతంలో గ్రామానికి చెందిన లోవరాజు అనే వ్యక్తి పై దాడి చేశాడంటూ కూడా పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనికి ముందు కూడా మరొక వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. దీంతో పోలీసులు జోక్యం చేసుకొని పెద్దల సమక్షంలో తేల్చుకోవాలని సూచించినట్లు విశ్వసనీయ సమాచారం. ప్రస్తుతం గ్రామంలో వాలంటీర్ శివ తనకు ప్రాణహాని ఉందంటూ భయాందోళన చెందు తున్నారు.

దీనిపై గ్రామ వైఎస్ఆర్సిపి నాయ కులు, మండల వైఎస్సార్సీపీ నాయకులు, నియోజక వర్గంలోని వైఎస్సార్ సీపీ నాయకులు స్పందించాలని వాలంటీర్లు అందరూ ఆవేదన వ్యక్తం చేయడం కొసమెరుపు.

సమస్యలు పరిష్క రించడంలో వైఎస్సార్ సీపీ నాయకులు ముందు వరుసలో ఉంటారు అని వేచి చూద్దాం.

# అనంతగిరి మండలంలో విజృంభిస్తున్న కరోనా

అనంతగిరి : అనంతగిరి మండలంలోని కివర్ల పంచాయతీ కివర్ల గ్రామంలో నలుగురు మహిళలకు ఒక మగవాడికి కరోనా పాజిటివ్ వచ్చిందని పినకోట మెడికల్ ఆఫీసర్ తెలిపారు. ప్రతీ ఒక్కరూ మాస్కులు వేసుకోవాలని శానిటైజర్ వాడాలని పినకోట వైద్యులు ప్రజలకు తెలిపారు.

# సచివాలయాలను తనిఖీ చేసిన డిఎల్పిఒ



గొలుగొండ : మండలంలోని ఏటిగైరంపేట, కొమిర గ్రామ సచివాలయాలను నర్సీపట్నం డివిజనల్ పంచాయతీ అధికారిణి శిరీషారాణి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. సచివాలయ సిబ్బంది మూమెంట్ రిజిస్టర్లు, హాజరు పట్టీలను తనిఖీ చేశారు. ఇంటి పన్ను రిజిస్టర్లు, స్టాక్ రిజిస్టర్లు, ట్యాంక్ క్లీనింగ్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న సచివాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్మాణాలను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్ లను ఆదేశించారు. పారిశుధ్యం పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఓడిఎఫ్ ప్లస్ సర్వేను రెండు రోజుల్లో పూర్తి చేయాలని అన్నారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.

# అగ్రవర్ణ పేదలను ఆదుకోవాలి - ఓసీ సంఘం



రైల్వే కోడూరు : ఓసీ సంఘం నియోజకవర్గ స్థాయి సమావేశం ఓబులవారిపల్లె మండలం కాపుపల్లె గ్రామంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా ఓసీ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కందనూరు వెంకట సుబ్బా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓసీ సంఘం నాయకుడు కందనూరు వెంకట సుబ్బా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు అగ్రవర్ణపేదలను కేవలం ఓట్ల సమయంలో ఉపయోగించుకుని ఓ.సి సమస్యల పరిస్కారానికి ఒక్క పార్టీ, ఒక్క రాజకీయ నాయకుడు కూడా ముందుకు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అగ్రవర్ణ పేదలు చాలా ప్రమాదంలో ఉన్నారని, అగ్రవర్ణ పేదల సమస్యల పరిస్కారం కొరకు ఓ.సీలు అందరూ ఏకతాటి పైకి వచ్చి ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఎస్.సి/ ఎస్ .టి లకు కల్పించినట్లే "విదేశివిద్యానిధి" పథకాన్ని నిరుపేద ఓసీలకు కూడా కల్పించాలని, దేశవ్యాప్తంగా దుర్వినియోగం అవుతున్న ఎస్సి ఎస్టి అట్రాసిటీ యాక్ట్ పూర్తిగా రద్దు చేయాలని ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశాడు.

**రైల్వేకోడూరు ఓసీ సంఘం అనుబంధ కమిటీల నియామకం**

ఓసీ సంఘం రైల్వేకోడూర నియోజకవర్గ యువజన అధ్యక్షుడుగా యర్రా వెంకటరెడ్డి, ఓసీ సంఘం ఓబులవారిపల్లె మండల అధ్యక్షుడుగా సయ్యద్ ఇమామ్ బాషా, ఓబులవారిపల్లె మండల రైతు విభాగం అధ్యక్షుడుగా పాగిలి సుబ్బరామిరెడ్డి, ఓబులవారిపల్లె మండల యువజన అధ్యక్షుడుగా ఉమ్మలరాజు సాగర్, ఓబులవారిపల్లె మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడుగా ఆలపాటి నరేంద్రారెడ్డి లను ఓసి సంగం వ్యవస్థాపక అధ్యక్షుడు కందనూరు వెంకట సుబ్బా రెడ్డి చేతులమీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో క్రమశిక్షణా కమిటీ ఛైర్మెన్ నాగెండ్ల వెంకట సుబ్బారెడ్డి, బుచ్చయ్య నాయుడు, గడ్డం నారాయణ, రాజోలి రాజారెడ్డి పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్ తో ఇంట్లో దగ్ధమైన విలువైన వస్తువులు

గాజువాక : 86వ వార్డు ఫకీర్ తకియా గ్రామంలో ఎండి ఆయు అనే వ్యక్తి కుటుంబ నివసిస్తుంది, అయితే ప్రమాదశాతు ఇంట్లో ఒక్కసారిగా షాక్ సర్క్యూట్ కారణంగా మంటలు చేలరేగి విలువైన ఎలక్ట్రిల్ వస్తువులతో పాటు సమాగ్రి కాలి బూడిద అయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు సమస్య తెలుసుకున్న వార్డు వైసీపీ కార్పోరేటర్ అభ్యర్థి, రాష్ట్ర వైసీపీ సిఈసి సభ్యులు దామా సుబ్బారావు బాధిత కుటుంబాన్ని పరామర్శించి తక్షణ సహయంగా రూ.5 వేలు నగదు అందజేసి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాను అని బరోసా ఇచ్చారు.

అలాగే సంఘటనను ఎమ్మార్వో, రెవిన్యూ అధికారులకు తెలియపర్చి కుటుంబంను ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం నుండి అన్ని విధాలా సహయం సహకారాలు అందిస్తాము అని కుటుంబంకి దామా సుబ్బారావు హామీ ఇచ్చారు.



కుటుంబాన్ని పరామర్శిస్తున్న దామా

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు ఆదేశాల మేరకు

# మంత్రి కొడాలి నాని పై పోలీసులకు ఫిర్యాదు



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం పోలీసు స్టేషన్ నందు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సోము వీర్రాజు ఆదేశాల మేరకు...

రాష్ట్ర మంత్రి కొడాలి వెంకటేశ్వరరావు(నాని) హిందు దేవుళ్ళపై మరియు ఆచార, సాంప్రదాయాలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకి నిరసనగా...

బీజేపీ నాయకులు కామర్స్ చిరంజీవి, పడాల.నాగు ఆధ్వర్యంలో అన్నవరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## పెద్దాపురం నియోజక వర్గం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప

# శ్రీ శృంగార వల్లభ స్వామి దేవస్థానం సందర్శన

పెద్దాపురం : మాజీ ఉపముఖ్యమంత్రి వర్యులు హెూం మంత్రి వర్యులు ప్రస్తుత పెద్దాపురం నియోజక వర్గం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప సోమవారం పెద్దాపురం మండలం చిన తిరుపతి గ్రామంలో గల శ్రీ శృంగార వల్లభ స్వామి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు జరిపించి.. రాష్ట్రంలో హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులు గురించి మాట్లాడారు. అనంతరం నిరసన తెలుపుతూ ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. రాష్ట్రంలో హిందూ దేవాలయాలపై రోజు రోజుకు దాడులు జరుగుతున్నా వైసీపీ ప్రభుత్వం ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తుంది. పగలు రాత్రి తేడ లేకుండ దేవాలయాలపై జరుగుతున్న దాడులు వైసీపీ ప్రభుత్వం మరియు పోలీసులు ఏమీ చేస్తున్నారు అని ఆయన ప్రశ్నించారు. నిన్నటికీ నిన్న ఏలేశ్వరం ఆలయం ధ్వంసం చేసిన విగ్రహం కుడా కనిపించకుండా మాయం చేశారు. కుడీ చేయి తో సంక్షేమ పథకాలు ఇచ్చి ఎడమ చేతి తో టాక్స్ లు పన్నులు రూపం లో లాక్కోవడం సరికాదు అని అన్నారు. ప్రశ్నించిన తెదేపా నాయకులు కార్యకర్తలు మీద కేసులు నమోదు చేసి బాధించడం సరికాదు అన్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రజలకు టాక్స్ లు మరియు పన్నులు పెంచి ఆర్థిక భారం పెట్టడం న్యాయం కాదు అని పేర్కొన్నారు. దేవాలయ దాడులపై నిరసన వ్యక్త పరుస్తూ ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు ఇప్పటికైనా ఈ దాడులపై ప్రభుత్వం కళ్ళు తెరిచి ... చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు కొత్తిం వెంకట శ్రీనివాసరావు కోటి గారు మరియు మాజీ సర్పంచ్ మొయిళ్ళ కృష్ణ మూర్తి . మరియు తిరుపతి దేవస్థానం కమిటీ సభ్యులు మరియు కంటిబొయిన వెంకటేశ్వరరావు. ఎగ్గాడ శ్రీను.శివ. తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# నగరంలోని ఊటగెడ్డ వార్డు సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన

# సంయుక్త కలెక్టరు వేణుగోపాల్‌రెడ్డి



విశాఖపట్నం : విధినిర్వహణలో అలక్ష్యం ప్రదర్శించినా, పనితీరును మెరుగుపరుచు కోకపోయినా కఠిన చర్యలు తీసుకోవలసి వస్తుందని సంయుక్త కలెక్టరు ఎం. వేణుగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు నగరంలోని ఊటగెడ్డ వార్డు సచివాలయాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ ఆయన ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న అన్ని అభివృద్ధి, సంక్షేమ కార్య క్రమాలను అమలు చేయడానికి చిత్తశుద్ధితో పనిచేయాలని సిబ్బందిని కోరారు. ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు రికార్డులను సవ్యంగా నిర్వహించాలని కోరారు. పంపిణీ చేయకుండా మిగిలిఉన్న 15 రేషను కార్డులను వాలంటీర్లకు యిచ్చి సత్వరమే పంపిణీ చేయాలని తెలిపారు. రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయకుండా సరిగ్గా సమాదానాలు యివ్వలేకపోయిన అడ్మినిస్ట్రేటర్ ను తీవ్రంగా మందలించారు. పనితీరును మెరుగుపరచు కోకపోతే తదుపరి పరిపాలనా చర్యలను తీసుకోవలసి వస్తుందని హెచ్చరించారు. అనుమతి లేకుండా గైరుహాజరైన వి.ఆర్.ఒ. వి.సూర్యప్రసాద్ పై చర్యలు తీసుకోవాలని, హాజరు పట్టికను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు.అదే భవనంలో ఉన్న యితర సచి వాలయాల సిబ్బందిని కూడా బాద్యతాయుతంగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహరాణిపేట మండల తహశీల్దారు అప్పలరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అనుమతి గోరంత... తవ్వకం కొండంత...

## - కొండలు మింగేస్తున్న విఘ్నేశ్వరుడు - ప్రభుత్వ ఆదాయానికి గండి





అనకాపల్లి : కొండలను సైతం ఉండ్రాళ్ళు గా చేసుకొని గనులు భూగర్భ శాఖలో పనిచేస్తున్న వినాయకులు ఆ శాఖనే తమ సొంత జాగీరుగా మలుచుకుని దంధాలకు దారులు చూపుతున్నారు అనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇతర జిల్లాల వారిని క్వారీల అనుమతి కోసం అప్లికేషన్ పెట్టించి భారీగా ముడుపులు ముట్టినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. లీజుకు తీసుకున్న వారు గజం స్థలం దాటిన వారిపై అధికార జులుం చూపి గ్రామస్తులు తోనే కేసులు పెట్టి ఇస్తా నని బెదిరింపులు ఒకవైపు, తన బొజ్జ నింపే వారికైతే గజం స్థలం కాదు కొండంత తవ్వినపర్వాలేదు వారికి నేనున్నానంటూ అభయ హస్తం అందజేస్తారని విమర్శలు వస్తున్నాయి. వీరి అక్రమాలకు క్వారీ అయితే 30,000, క్రషర్ అయితే లక్ష రూపాయలు ఏడాదికి కట్టాలని హుకుం కూడా జారీ అట. మరోవైపు ఇదంతా కాకుండా భవన నిర్మాణ యజమానులతో మాట్లాడి వారికి మెటీరియల్ క్వారీల నుండి అందజేసి వారి దగ్గరనుండి సొమ్ము మాత్రం వీరికి అందేలా మరో ఇద్దరు ఉద్యోగస్తులు సహకారం.వీరి ఒత్తిడి తట్టుకోలేక లీజు దారులు ఎదురు తిరిగితే కాపు నాయకులు మావారు మమ్మల్ని మీరేం చేయగలరు అన్న దూషణలు. ఈ శాఖపై ఎన్ని ఫిర్యాదులు వచ్చినా పట్టించుకోనే నాథుడే లేడు. ఓవర్ లోడుతో వెళ్తున్న లారీలు సైతం వీళ్లు చేస్తున్న వసూళ్లు అమ్మో అనిపిస్తున్నాయి అని అంటున్నారట. జిల్లా కలెక్టర్ ఈ శాఖపై క్వారీలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తే బాగుంటుందని పలువురి భావన.

# సముద్ర తీరంలో మృతిచెందిన ఇద్దరు విద్యార్థుల కుటుంబాలకు ఆర్థిక సాయం చేసిన

# భీమిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ముత్తంశెట్టి మహేష్

భీమునిపట్నం : జీవిఎంసి 4వవార్డు మంగమారిపేట సముద్ర తీరంలో మృతిచెందిన ఇద్దరు విద్యార్థుల కుటుంబాలను భీమిలి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ ముత్తంశెట్టి మహేష్ పరామర్శించి.

అవంతి ఫౌండేషన్ తరపున ఒక్కొక్క కుటుంబానికి పదివేల వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించారు.

ఈ సందర్భంగా ముత్తంశెట్టి మహేష్ మాట్లాడుతూ ఇద్దరు విద్యార్దులు మైనర్లు కావడంతో ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక సహాయం అందే అవకాశం లేనందున, పర్యాటక శాఖ మంత్రి ముత్తం శెట్టి

.శ్రీనివాసరావు వారి కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిలి మండల తహసీల్దార్ కె.వి.ఈశ్వరరావు, ఆసుపత్రి ప్రధాన వైద్యులు దిద్దే సిద్దార్థ కుమార్, వైసీపీ నాయకులు మైలపల్లి.షణ్ముఖరావు, దౌలపల్లి.కొండబాబు, కారి. పరదేసి, అల్లిపిల్లి నరసింగరావు, తదితరులు పాల్గొన్నారు.

# సత్యనారాయణ సాహూకి నివాళులర్పించిన ఎస్‌బిఐ సిబ్బంది



విశాఖపట్నం : స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ సర్కిల్ అధ్యక్షులుగా పనిచేసిన సత్యనారాయణసాహూ ఆదివారం స్వర్గస్తులైనారు. ఈయన స్టేట్‌బ్యాంక్ యందు వివిధ హోదాలలో పనిచేసి అందరి మన్ననలు పొందారు. అలాగే ఆఫీసర్స్ అసోసియేషన్ విశాఖపట్నం రీజయిన్ పరిధిలో డిప్యూటీ జనరల్ సెక్రటరీగా 2001 నుండి 2011 వరకు పనిచేశారు. అలాగే 2011 నుండి పదవీ విరమణ చేయువరకు ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా పనిచేసి, అసోసియేషన్ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. ఈయన మృతి పట్ల స్టేట్‌బ్యాంక్ యొక్క వివిధ సంఘాల ప్రతినిధులు సోమవారం విశాఖలోని జోనల్ ఆఫీస్ ఆవరణలో సంతాప సభ ఏర్పాటు చేసి వారికి తమ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిజియం కె.రంగరాజన్, వివిధ రీజియన్‌ల ఎజియంలు, అవార్డు స్టాఫ్ డిజిఎస్ సుష్మ, పెన్షనర్స్ అసోసియేషన్ డిజియస్ వి.నరసయ్య, ఆఫీసర్స్ అసోసియేషన్ డిజియస్ పి.ప్రవీణ్‌కుమార్, రీజనల్ సెక్రటరీ ఎంజెయస్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భూరికార్డుల స్వచ్ఛీకరణ జరగాలి

## - సంయుక్త కలెక్టర్ సుమిత్ కుమార్



శ్రీకాకుళం : జిల్లాలోని ప్రతీ మండలంలో మూడు గ్రామాలను ఎంపికచేసి భూమి రికార్డుల స్వచ్ఛీకరణ కార్యక్రమాలను వీలైనంత త్వరగా చేపట్టాలని సంయుక్త కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో భూరికార్డుల స్వచ్ఛీకరణపై సంబంధిత అధికారులతో జె.సి సమీక్షా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జె.సి మాట్లాడుతూ ప్రతీ మండలంలో మూడు గ్రామాలను ఎంపికచేసి నిర్ణీత ప్రోఫార్మా 1 మరియు 2కు సంబంధించి అప్ డేషన్ పూర్తికావాలన్నారు. మూడు గ్రామాల మాన్యువల్ సర్వే భూరికార్డులను తీసుకొని గతంలో చేసిన డేటా ఎంట్రీతో సరిపోల్చాలని, ఏదైనా వ్యత్సాసం ఉంటే వాటిని సరిదిద్దాలని కోరారు. మాన్యువల్ భూరికార్డులో ఉన్న వివరాలు డేటా ఎంట్రీ చేయబడిన సర్వే మరియు భూవివరాలతో సరిపోయేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పనిని గ్రామ రెవిన్యూ సెక్రటరీలు, గ్రామ సర్వేయర్లు పూర్తిచేయాలని అనంతరం మండల సర్వేయర్ మరియు తహశీల్ధారు తనిఖీ చేసి మూడు రోజుల్లోగా వాటిని ధృవీకరించాలని వివరించారు. ఈ దశ పూర్తయిన తదుపరి మూడు గ్రామాలకు సంబంధించిన సర్వే మరియు భూరికార్డుల ప్రాప్తికి సిద్ధం చేసుకోవాలని, ప్రతి సర్వే నెంబరు సబ్ డివిజన్ లో గల విస్తీర్ణం మరియు వర్గీకరణ మరోసారి నిర్ధారించుకోవాలని స్పష్టం చేసారు. సర్వే మరియు భూ రికార్డులు గత 60 నుండి 90 ఏళ్ల క్రితం తయారు చేయబడినందున, సర్వే నెంబర్లు, విస్తీర్ణం మరియు వర్గీకరణ వంటి అనేక వివరాలు గణనీయంగా మార్పులు చెంది ఉంటాయన్నారు. కావున భూకమతాలు వారి అజమాయిషీ చేసిన తరువాత మాత్రమే వెబ్ ల్యాండ్ అడంగళ్ ప్రాప్తికి సర్వే మరియు భూ రికార్డుల్లో అవసరమైన వివరాలను నమోదుచేయవలసి ఉంటుందన్నారు. రైతులకు, పట్టాదారులకు సంబంధించిన భూములలో భాగ పంపకములు, క్రయవిక్రయాలు, గిఫ్ట్ లు, పట్టాదారుల మరణాంతరం వారసుల పేరున హక్కులు బదలాయించుట వంటి అనేక కారణాల వలన వెబ్ ల్యాండ్ అడంగళ్ లోని వివరాలు నవీకరించవలసిన అవసరం కూడా ఉంటుందని, భూ సేకరణ , డీపట్టా మంజూరు చేయుట, భూ బదలాయింపు, ఎలిమినేషన్ వంటి ప్రక్రియల ద్వారా భూరికార్డుల్లో నిరంతరం మార్పులు చోటుచేసుకుంటాయన్నారు.

ఈ ప్రక్రియ పూర్తయితే రైతులు, పట్టాదారులు గ్రామ సచివాలయాలు, మీ-సేవా కేంద్రాల ద్వారా అవసరమైన ఇ-పట్టాదారు పాసు పుస్తకాలు, 1బి ప్రతులు, అడంగళ్ కాపీలు దోషరహితంగా పొందే పరిస్థితి వస్తుందని, ఈ లక్ష్యంతోనే సర్వే బృందాలు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమాలపై మండల తహశీల్ధారులు ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు.

ఇతర సాంకేతిక కారణాల వలన రైతు భరోసా, వ్యవసాయ ఉత్పాదితాలు, సరఫరా మరియు కనీస మద్ధతు ధర పొందడం విషయంలో ఇబ్బందులు ఉండరాదని జె.సి స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంపై రెవిన్యూ డివిజనల్ అధికారులు, సర్వే మరియు భూరికార్డుల సహాయ సంచాలకులు ఎప్పటికపుడు పర్యవేక్షించి నివేదికను తమకు అందజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సహాయ కలెక్టర్ యం.నవీన్, జిల్లా రెవిన్యూ అధికారి బలివాడ దయానిధి, సర్వే మరియు భూరికార్డుల సహాయ సంచాలకులు కె.ప్రభాకర్, డివిజనల్ ఇన్ స్పెక్టర్ జి.వెంకటరావు, మండల తహశీల్ధారులు, సర్వేయర్లు,వి.ఆర్.ఓలు , గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే తొలిసారిగా ఏపీ పోలీస్ శాఖ సరికొత్త యాప్



విశాఖపట్నం : దేశంలోనే తొలిసారిగా ఏపీ పోలీస్ శాఖ సరికొత్త యాప్ ను రూపొందించింది. రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్లను అనుసంధానిస్తూ స్టేషమీ వెళ్లే అవసరం లేకుండా ప్రజలకు 87 రకాల సేవలను పొందేలా ప్రత్యేకంగా ఏపీ పోలీస్ సేవ'యాప్ ను అందుబాటులోకి తీసుకువచ్చింది. పోలీసు స్టేషన్ ద్వారా లభించే అన్ని రకాల సేవలను ఈ మొబైల్ యాప్ ద్వారా పొందవచ్చు. అన్ని నేరాలపై ఫిర్యాదులు చేయొచ్చు. అంతే కాకుండా ఫిర్యాదులకు రశీదు కూడా పొందే విధంగా యాప్ ను రూపొందించారు. పోలీసు వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు నాంది పలకనున్న ఈ ఏపీ పోలీస్ సేవ యాప్. పీపుల్స్ ఫ్రెండ్లీ పోలీసింగ్ అందించేందుకు ఎపి పోలీసు సేవ సిటిజన్ సర్వీసు అప్లి కేషన్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సెప్టెంబర్ 21న ఆవిష్కరించగా, ఆవిష్కరణ కార్యక్రమంలో జుమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎస్పీ శ్రీ బి.కృష్ణారావు ఐపీఎస్ మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొ న్నారు ఈ యాప్ వలన ప్రజలు తాము ఉన్న ప్రదేశం నుంచే మొబైల్ ద్వారా ఫిర్యాదు చేసే అవకాశంఉన్నందున, సమయం, శ్రమ పడవలసిన అవసరం లేకుండా స్వేచ్ఛగా, ఏటువంటి సంకోచం లేకుండా తమ బాధలను నిర్భయంగా తెలుపుకొనే అవకాశం లభిస్తు ందని జిల్లా ఎస్పీ రాష్ట్ర ముఖ్యమంత్రి గారితో మాట్లా డుతూ అభిప్రాయపడ్డారు అనంతరము పాడేరు పోలీసు స్టేషన్లో పనిచేస్తున్న మహిళా కానిస్టేబుల్ కుమారి వై.శివలక్ష్మి మాట్లా డుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులుతో పాడేరు మారుమూల మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాలలో సరైన రవాణా సౌకర్యం లేని ప్రాంతాలలోనుంచి గిరిజనులు పోలీసు స్టేషన్ కు రావడం వ్యయ ప్రయాసాలతో కూడుకున్నదని, ఈ యాప్ ద్వారా వారు తమ ఫిర్యాదును సులువుగా పంపించ వచ్చని, వాటిని తక్షణమే పరిస్కరించుటకు మార్గం సుగుమమయిందని వారి సమస్యను పరిస్కరించి ప్రభుత్వానికి, పోలీసు శాఖకు మంచిపేరు తెస్తా మని అన్నారు. జిల్లా ఎస్పీ ప్రజల్లో ఈ యాప్ గురించి విస్తృత ప్రచారం కల్పిస్తామన్నారు.

ఈ కార్యక్రమములో రాహుల్ దేవ్ సింగ్ ఐ.పి.ఎస్., అదనపు ఎస్.పి., ఎస్.ఈ.బి., - బి.అచ్యుతరావు, అదనపు ఎస్.పి., క్రైమ్- ఎస్.అప్పలనాయిడు డి.ఎస్.పి, డి.ఎస్.బి., - క్రె.ప్రవీణ్ కుమార్, డి.ఎస్.పి., డి.టి.సి., - ఇన్స్పెక్టర్ లు జి.వి.రమణ, కె.కె.విజయనాథ్, సి.హెచ్.ప్రసాద్., రేవతమ్మ, - ఎస్.ఐ., లు కె.కుమార స్వామి, శ్రీనివాస్, ఎస్.ఐ., పాడేరు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు మేలు చేసే వ్యవసాయ బిల్లులు తెచ్చిన నరేంద్ర మోడీకి ధన్యవాదాలు




విశాఖపట్నం : "కేంద్రప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన వ్యవసాయ బిల్లు ముఖ్య ఉద్దేశ్యం మధ్య దళారీల నుండి రైతులని రక్షించడం ఈ బిల్లుల వల్ల దేశం లో ఉన్న 80% చిన్న,సన్నకారు రైతులకి మేలు కలుగుతుంది.మధ్య దళారీలు, కమిషన్ ఏజెంట్లని రైతులకి దూరంగా ఉంచుతుంది. ఈ బిల్లు. తను పండించిన పంటకి తానే ధర నిర్ణయించుకునే వెసులుబాటు ఇస్తుంది ఈ బిల్లు.అలాగే దేశంలో ఎక్కడయినా తమ పంటని అమ్ముకునే స్వేచ్ఛని ఇస్తున్నది ఈ బిల్లు.ఈ బిల్లు వల్ల నష్టపోయేది కమిషన్ ఏజెంట్లు,పెద్ద ఎత్తున కార్పొరేట్ వ్యవసాయం చేసే వాళ్ళ మాత్రమే. ఇప్పటివరకు దళారీలు,మార్కెట్ కమిటీలు నిర్ణయించిన ధర కే అమ్ముకోవాల్సి వస్తున్నది ఒక్కో సారి పంటకి అయ్యిన ఖర్చు,రవాణా ఛార్జీలు కూడా గిట్టుబాటు అవట్లేదు. దళారీలు అందరూ సిండికేట్ అయి రైతులని ముంచుతున్నారు. ఈ అగ్రి బిల్ ప్రకారం రైతు తన పంటని ఎవరికయినా అమ్ముకోవచ్చు.తన పొలం దగ్గరే తనకి నచ్చిన ధరకి అమ్ముకోవచ్చు ఎవరికయినా. ముందస్తుగా ఒప్పందం చేసుకొని ఎవరికి ఏ పంట ఎంత కావాలో ఆ పంట వేసి వాళ్ళకి నేరుగా అమ్ముకోవచ్చు.

దీనివలన తన పంటని తన పొలం దగ్గరే అమ్ముకోవడం వల్ల రవాణా ఖర్చు ఉండదు, రోజుల తరబడి మార్కెట్ యార్డ్లో కొనేవాడి కోసం ఎదురుచూడడం అనేది ఇక ఉండబోదు.పైగా మార్కెట్ పన్నులు ఉండవు.

అత్యవసర వస్తువుల చట్టంThe essential commodities (Amendment) Bill, 2020 వల్ల తృణ ధాన్యాలు,పప్పులు. ఆయిల్ సీడ్స్,వంట నూనెలు,ఉల్లిపాయలు, ఆలుగడ్డలు లాంటి వాటిని తీసేస్తున్నారు,ఇప్పటివరకు ఎస్సెన్షియల్ కొమొడిటీస్ యాక్ట్ కింద ఉన్నాయి అంటే వీటి అమ్మకాలమీద ఆయా రాష్ట్ర ప్రభుత్వాల నియంత్రణ ఉండేది అది ఇప్పుడు ఉండదు.అలాగే రైతులు పండించిన తమ పంటని తనకి నచ్చిన ధర వచ్చేవరకు నిల్వ చేసుకోవచ్చు వీటి మీద ఎలాంటి ఆంక్షలు ఇక ముందు ఉండబోవు.అంటే ఎంత స్టాక్ చేసుకోవాలో లిమిట్ అనేది ఉండబోదు.

దీనివల్ల విదేశాలనుండి పెట్టుబడులు వస్తాయి వ్యవసాయ రంగానికి అలాగే ప్రైవేట్ సెక్టార్ నుండి నిధులు రైతులకి లభిస్తాయి.పెద్ద పెద్ద సంస్థలు తమకి కావాల్సిన పంట కోసం రైతులతో ఒక ధర నిర్ణయం చేసుకొని ముందుగా అడ్వాన్స్ చెల్లిస్తారు పంట చేతికి రాగానే వాళ్ళే తీసుకెళ్తారు. రైతుకీ డబ్బు,రవాణా, మార్కెట్ పన్ను లాంటివి ఉండవు. FDI [Foriegn Direct Investments లు మన రైతులమీద పెట్టుబడులు పెడతారు ఇది చాలా ముఖ్యమయిన అంశం.

# 7వవార్డులో మంత్రి అవంతి త్వరగా కోలుకోవాలని పూజలు



మధురవాడ : రాష్ట్ర మంత్రి అవంతి శ్రీనివాస్ కరోనా నుండి తొందరగా కోలుకోవాలని వైసిపి సీనియర్ నాయకులు మొజ్జాడ రమణమూర్తి ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మహా విశాఖ 7 వ వార్డ్ పరిధి ఉడా కాలనీలోని శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో 108 కొబ్బరికాయలతో ప్రత్యేక అభిషేక, పుజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొరోనాని లెక్కచేయకుండా లాక్ డౌన్ సమయంలో బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉన్నారని కొనియాడారు. అటువంటి గొప్ప నాయకుడు కరోనా బారిన పడడం బాధాకరమని అన్నారు.

మంత్రి తొందరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలిపారు.

కార్యక్రమంలో 7వార్డు అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావు, 7 వార్డు కార్పొరేటర్ అభ్యర్థి పోతిన లక్ష్మీపరమేశ్వరి, పిళ్లా సత్యనారాయణ,పిళ్లా కృష్ణ మ్మూర్తి పాత్రుడు, పిళ్లా స్సూరిబాబు, రాజేశ్వరి, వాండ్రాసి రవి, అల్లాడ లింగేశ్వరావు, కుడితి రామారావు, వంకాయల మారుతీ ప్రసాద్, పోతిన చిన్ని, తిరుమలరావు, పివిజి అప్పారావు, బైపిల్లి ప్రసాద్, బంగారు ప్రకాష్, పోతిన పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ విశాఖ జివిఎంసి కంచరపాలెం పరిధిలో కరోనా పరీక్షలు



విశాఖపట్నం : గేటర్ విశాఖ జివిఎంసి కంచరపాలెం పరిధిలోగల పరిణయం ఫంక్షన్ హాల్ బస్టాప్ వద్ద రోజుకి 80 మందికి కరోనా పరీక్షలు చూశారు. ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు టెస్ట్ చేయడం జరిగింది సచివాలయం నుండి జి.వి.యం.సి జిఎం ఆదేశాల మేరకు41 వార్డు నుంచి సుభాష్ నగర్ తుమ్మలపాలెం ఐ.టి.ఐ జంక్షన్ మరియు డి.యం.హెచ్.ఓ. మెడికల్ ఆదేశాల మేరకు కరోనా టెస్ట్ 80 మందికి చేశారు. సచివాలయ నంబర్స్. 301.302.303.304 అనంతరం జీవీఎంసీ జూన్ 4 కమిషనర్. పి. సింహాచలం సమక్షంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలిమ హెల్త్ సెక్రెటరీ జేసీ కరుణ కుమారి జి శాంతి కుమారి ఏ శ్రీదేవి ఎస్ లలిత కుమారి దివ్య మెడికల్ ఆశా వర్కర్ రాధా మరియు జ విశాఖ కళాసాగర్ సంస్థ ఫిలిం యాక్టింగ్ కల్చరల్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు కరెడ్ల అప్పలరాజు సేవ దృకృధంతో వార్డ్ దగ్గరుండి సభ్యులు కరోనా టెస్ట్ కు తీసుకెళ్లడం జరిగింది సచివాలయం అడ్మిన్ లక్ష్మి స్వరాజ్ వాలంటీర్లు క రెడ్ల రేవతి సత్య సిహెచ్ వెంకట్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పదివేల మందికి నిత్యావసర వస్తువులు

## - స్టీల్ అండ్ సిమెంట్ డీలర్స్ ఆధ్వర్యంలో పంపిణీ - జువారి సిమెంట్ సౌజన్యంతో నిర్వహణ




విశాఖపట్నం : కోవిడ్ 19 నేపధ్యంలో తమ సంస్థ సామాజిక బాధ్యతగా పదివేల మందికి నిత్యావసర వస్తువులు అందచేయడం జరుగుతుందని అని జువారి సిమెంట్స్ కంపెనీ జనరల్ మేనేజర్ తిలక్ బాబు తెలిపారు. తెలుగు రాష్ట్రాలలో అన్నం పేరిట ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నట్టు ఆయన చెప్పారు. ఆదివారం ఉదయం అక్కయ్యపాలెం విశాఖ స్టీల్ అండ్ సిమెంట్ డీలర్స్ అసోసియేనన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 1000 మంది కళాసీలు, వ్యాన్, ఆటో డ్రైవర్లు ఇతర సిబ్బందికి నిత్యావసర వస్తువుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన కె తిలక్ బాబు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా జువారి సిమెంట్ తన వంతు సామాజిక బాధ్యతగా సేవలను అందచేస్తోందన్నారు. ఇందుకోసం ప్రతి సిమెంట్ బస్తా పైన ఒక రూపాయి పక్కన పెట్టి ఆ సొమ్ముతో ఆయా సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సేవల కొనసాగిస్తున్నామని అయితే విశాఖలో మరింత మందికి నిత్యావసర వస్తువులను దశలవారీగా అందచేయనున్నట్టు ఆయన స్పష్టం చేశారు. గౌరవ అతిధిగా హాజరైన జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ కరోనా నేపధ్యంలో విశాఖ స్టీల్ అండ్ సిమెంట్ డీలర్స్ అసోసియేషన్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఇప్పటికే సిమెంట్ డీలర్స్ అసోసియేషన్ కార్యవర్గం సుమారు 6 లక్షల రూపాయిలతో దశలవారీగా నిత్యావసర వస్తువులను అందచేశారన్నారు. భవిష్యత్‌లో వారి సేవలు మరింతగా విస్తరించాలని ఆయన అకాంక్షించారు. కోవిడ్ నేపధ్యంలో జర్నలిస్టులు అందించిన సేవలు అందరి మన్ననలు పొందుతున్నాయిని అన్నారు. ప్రధాని మోడి తో పాటు ప్రతి ఒక్కరు మీడియా సేవలకు జేజేలు పలుకుతున్నారని ఫ్రంట్ లైన్ వారియర్స్‌గా గుర్తించి జర్నలిస్టులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని శ్రీనుబాబు కోరారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశాఖ జిల్లా స్టీల్ అండ్ సిమెంట్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అచ్యుతరావు మాట్లాడుతూ తమ అసోసియేషన్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కరోనా నేపధ్యంలో ఇప్పటికే అనేక మందికి నిత్యావసర వస్తువుల అందచేశామన్నారు. ఇప్పుడు జువారి సిమెంట్ సంస్థ సౌజన్యంతో తొలివిడతగా వెయ్యిమందికి దశలవారీగా మరికొంతమందికి నిత్యావసర వస్తువుల పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో అసోసియేషన్ చైర్మన్ త్రినాధరావు, కార్యదర్శి ఉమామహేశ్వరావు కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

# ఉత్కృష్టమైన కలపతో శ్రేష్టమైన రథం తయారుచేయాలి

- అంతర్వేది నూతన రథ నమూనాను స్వామిజీకి చూపిన దేవాదాయ శాఖ
- ఆగమ సలహా మండలి ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి స్వామీజీ సూచన
- బిట్రగుంట, అంతర్వేది ఘటనలు అరిష్టానికి సూచన.. ప్రాయశ్చిత్త హెూమాలు చేపట్టాలి
- అన్యాక్రాంతమైన దేవస్థానం భూములను స్వాధీనం చేసుకోవాలి
- హైందవ సాంప్రదాయాలపై అనుమానాలను నివృత్తి చేసేందుకు ఆగమ సలహా మండలిని ఏర్పాటుచేయాలి

**శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి సూచనలు**





విశాఖపట్నం : అంతర్వేది నూతన రథ నిర్మాణానికి ఉత్కృష్టమైన కలపతో శ్రేష్టమైన రథం తయారు చేయాలని విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వారు దేవాదాయ ధర్మదాయ శాఖ వారికి సూచనలు చేసారు.

విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారిని, ఉత్తరపీఠాధిపతులు శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామీలను మంత్రులు వెల్లంపల్లి శ్రీనివాస్, శ్రీరంగనాథరాజు, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ మల్లాది విష్ణు, దేవాదాయ శాఖ కమిషనర్ అర్జున్ రావు, విశాఖ ఉత్తర నియోజక సమన్వయకర్త కె.కె.రాజు కలిశారు. సోమవారం విశాఖ శ్రీ శారదా పీఠానికి వచ్చి స్వామీజీల ఆశీస్సులు అందుకున్నారు. పీఠం ప్రాంగణంలోని రాజశ్యామల అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

అనంతరం సుదీర్ఘ సమయం స్వామిజీతో భేటీ అయ్యారు. దగ్ధమైన రథం స్థానంలో నిర్మించ తలపెట్టిన నూతన రథ నమూనాను స్వామీజీకి చూపించారు. ఈ సందర్భంగా స్వామీజీ దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, కమిషనర్ అర్జున్ రావులకు పలు సూచనలు చేశారు. గతంలో ఉన్న రథాని కన్నా శ్రేష్ఠమైనదిగా నూతన రథం ఉండాలన్నారు స్వామి స్వరూపానందేంద్ర. రథ నిర్మాణానికి ఉత్కృష్టమైన కలప వినియోగించాలని సూచించారు.

కొండ బిట్రగుంట, అంతర్వేది దేవస్థానముల్లో రథాలు దహనమవడం అరిష్టానికి సూచన కాబట్టి అయా దేవస్థానాల్లో ప్రాయశ్చిత్త హెూమాలు చేపట్టాలన్నారు.

అలాగే అంతర్వేది దేవస్థానానికి చెందిన వందలాది ఎకరాలు అన్యాక్రాంతమైనందున దేవాదాయ శాఖ వాటిపై దృష్టి సారించాలని, వాటిని స్వాధీనం చేసుకుని దేవాదాయశాఖ ఆదాయం పెరిగేలా మార్గాన్ని అన్వేషించాలని సూచించారు. హైందవ సంప్రదాయాలపై అనుమానాలు రేకెత్తుతున్న నేపథ్యంలో వాటిని నివృత్తి చేసుకోవడానికి ప్రభుత్వం ఆగమ సలహా మండలిని ఏర్పాటు చేయడం మంచిదని అభిప్రాయపడ్డారు.

ఈ సలహా మండలిలో ఆరు ఆగమాలకు చెందిన పండితులను భాగస్వాములను చేయాలని శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారు సూచించారు.



## విశాఖను ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దడమే


# సీఎం జగన్ ధ్యేయం

**ఉత్తరాంధ్ర ప్రజలు సౌమ్యులు**

**ఉత్తరాంధ్ర ప్రజా ఆకాంక్ష దీక్ష కు మద్దతు తెలిపిన కె.కె.రాజు, మళ్ల విజయప్రసాద్**



విశాఖ సిటీ : విశాఖకు పరిపాలన రాజధాని కోసం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద గత 4రోజులుగా వాసుపల్లి జానకిరామ్ 'ఉత్తరాంధ్ర ప్రజా ఆకాంక్ష దీక్ష' చేస్తున్నారు. ఈ దీక్ష కు మద్దతు గా సోమవారం విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు మరియు మాజీ ఎమ్.ఎల్.ఏ, విశాఖ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త మళ్ళ విజయప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ దీక్షకు మద్దతు తెలిపారు. అనంతరం నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. ఈ సందర్భంగా కె.కె రాజు, మళ్ల విజయ్ ప్రసాద్ మాట్లాడుతూ వై.యస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటినుండి ఉత్తరాంధ్రను అభివృద్ధి పరచాలి, ఉత్తరాంధ్ర ప్రజలు సౌమ్యులు ఎవరినైనా స్వాగతిస్తారు, అభివృద్ధి కాక్షిస్తారు అని తెలియజేశారు. విశాఖపట్నంను పరిపాలనా రాజధానిగా చేయటం ద్వారా ఇక్కడ అందరి సహకారంతో ఈ నగరాన్ని ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చేయడం ద్వారా స్థానికంగా ఉన్న అందరికి ఉద్యోగాలు వస్తాయని మంచి ఆలోచనలతో విశాఖపట్నంను ప్రపంచంలో నంబర్-1 నగరంగా అభివృద్ధి చేయాలని మన జగన్మోహన్ రెడ్డి కంకనబద్ధులు అయి ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర, పశ్చిమ నియోజకవర్గల మాజీ కార్పొరేటర్లు,వార్డు అభ్యర్థులు,వార్డు అధ్యక్షులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఇష్టారీతిన మాట్లాడితే సహించం : సోము వీర్రాజు

అమరావతి: దేవాలయాలపై మంత్రి కొడాలి నాని చేసిన వ్యాఖ్యలను ఏపీ భాజపా అధ్యక్షుడు సోము వీర్రాజు ఖండించారు. నాయకులు ఇష్టారీతిన మాట్లాడటం సరికాదన్నారు. మాట్లాడే భాష ద్వారా ప్రజలకు ఏం సందేశమిస్తున్నామో గుర్తుంచుకోవాలన్నారు. ఏ సీఎం అయినా తమ సభ్యులు సరిగా మాట్లాడేలా చూడాలని హితవు పలికారు. నాయకులు వినియోగించే భాషపట్ల చట్టబద్ధత ఉండా లని చెప్పారు.ఇష్టారీతిన మాట్లాడకుండా భవిష్యత్‌లో భాజపా పాలసీ చేయబోతోందన్నారు. దేవుళ్ల పట్ల ఇష్టారీతిన మాట్లాడటాన్ని భాజపా హర్షించదని, మంత్రి కొడాలి నాని తన వ్యాఖ్యలను ఉప సంహకరించుకోవాలని సోము వీర్రాజు డిమాండ్ చేశారు.



## కరోనా కష్టకాలంలో ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించడం అభినందనీయం

**- కళా హాస్పిటల్ ఉచిత సేవలు నిరంతరం కొనసాగాలి - ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వారోత్సవాలు**





పాయకరావుపేట (విశాఖ రూరల్) : ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వారోత్సవాల్లో సందర్భంగా చివరి రోజు నక్కపల్లి మండలం పాటిమీద గ్రామంలో బి జి పి నాయకులు, జిల్లా గ్రంధాలయం సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ వ్యవసాయ క్షేత్రంలో విశాఖ పట్నం కళా హాస్పిటల్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ పైడి వెంకటరమణ మూర్తి స్వయంగా పాల్గొని రోగుల సమస్యలు అడిగి తెలుసుకుని వారికి సంబందించిన మందులు, మెడికల్ కిట్స్ సుమారు 200మందికి అందివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి తోట నగేష్ మాట్లాడుతూ ముందుగా కళా హాస్పిటల్ డాక్టర్ పైడి వెంకటరమణ మూర్తి కి హాస్పిటల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేసారు.

అలాగే ఈ సేవా కార్యక్రమంలో భాగంగా ఈ గ్రామంలోమంచి నీటి ఎద్దడి ఎక్కువగా వుంది వచ్చేది వేసకాలం కాబట్టి ఆ ఇబ్బంది లేకుండా ఈ ప్రాంతంలో మంచి నీరు ట్యాంక్ ఏర్పాటు చేయడం జరుగుతుంది తోట నగేష్ హామీ ఇచ్చారు. దీనివల్ల ఈ చుట్టు ప్రక్కల గ్రామాలకు నీటి ఎద్దడి తగ్గుతుంది అని తెలిపారు. అనంతరం నక్కపల్లి మండలం వైకాపా నాయకులు వీసం రామకృష్ణ మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో ఇటువంటి ఉచిత మెడికల్ కేంప్లు ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమం అని అన్నారు. అందుకు తోట నగేష్ కి అలాగే కళా హాస్పిటల్ డాక్టర్ వెంకటరమణ మూర్తికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమంలకు మా వైకాపా పార్టీ తరుపున ఎల్లవేళలా సహాయ సహకారాలు వుంటాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పైడి వెంకటరమణ మూర్తి మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో భారత దేశ కీర్తి ప్రతిష్టలను పెంపొందించిన ఘనత భారత ప్రధాని నరేంద్ర మోడీకే దక్కుతుందని డాక్టర్ పి వి రమణ మూర్తి తెలియజేశారు. తమ ప్రియతమ నాయకుని జన్మదిన వారోత్సవాలు ఇంత ఘనంగా నిర్వహించడం పట్ల బిజెపి నాయకుడు తోట నగేష్ ను ఆయన అభినందించారు. పేద రోగులకు ఉచితంగా వైద్యసేవలు అందించడంలో కళా హాస్పిటల్ నిరంతరం అందుబాటులో ఉంటుందని ఆయన డాక్టర్ పివి రమణ మూర్తి హామీ ఇచ్చారు.

అనంతరం డాక్టర్ వెంకటరమణ మూర్తి కి ఘనంగా సత్కరించారు. బి జె పి నాయకులు రవిరాజు, మంచాల గాంధీ,యల్లపు నూకరాజు, ఇంజరపు సూరిబాబు, పెంకె శ్రీను, మరియు , మాజీ సర్పంచ్ గోవింద్, పోసురి శ్రీను, శ్రీకాంత్, మరియు బాలేపల్లి చినబాబు, పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అపోలో క్యాన్సర్ హాస్పిటల్స్‌లో

# అరుదైన అత్యాధునిక శస్త్రచికిత్స



విశాఖపట్నం : 42 ఏళ్ల విజయవాడ వాసికి దవడకు క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయింది, లాక్ డౌన్ కారణం గా మరియు కరోనా భయముతో చికిత్స తీసుకోవడములో జాప్యం జరగడంతో క్యాన్సర్ తీవ్ర దశకు చేరుకుంది. సదరు రోగి అపోలో కాన్సర్ హాస్పిత్రి విశాఖపట్నం కు వెళ్లగా. డా.హేమంత్ వర్మ, హెడ్ అండ్ నెక్ సర్జన్ ని సంప్రదించారు, సదురు రోగికి తదుపరి పరీక్షలు నిర్వహించి ఇతర వ్యాధి కారణాలు మరియు వ్యసనాలు లేనందున, వర్చ్యువల్ ప్లానింగ్ ఎయిడెడ్ అంకో ప్లాస్టిక్ సర్జరీ చేయబడినది. దీనిలో భాగంగా క్యాన్సర్ కారణంగా తీసివేయబడిన దవడను అంకో ప్లాస్టిక్ విధానంలో దవడను నిర్మించడానికి అధునాతన వర్చ్యువల్ ప్లానింగ్ పరిజ్ఞానంముతో క్రొత్త దవడను పునః నిర్మించారు, ఈ శస్త్రచికిత్స పది గంటల పాటు జరిగింది. ప్రస్తుతం రోగి యొక్క ఆరోగ్యం నిలకడగా ఉన్నది. అమెరికా మరియు ఐరోపా దేశాలలో అవలంబించే ఈ తరహా చికిత్స మన రాష్ట్రం మరియు పరిసర ప్రాంతాలలో మొట్ట మొదటిసారిగా డా.హేమంత్ వర్మ బృందం విజయవంతంగా నిర్వహించి నట్లు అపోలో క్యాన్సర్ హాస్పిటల్స్ నిర్వాహకులు తెలిపారు.

### అయోధ్యలో భూముల ధరలకు రెక్కలు

లఖ్‌నవూ (ఉత్తరప్రదేశ్): రామ జన్మభూమి అయోధ్యలో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. నెల కిందటి వరకూ చదరపు గజం రూ.1000 నుంచి రూ.1500 ఉండగా ప్రస్తుతం రూ.3వేల వరకూ పలుకుతోంది. అయోధ్యలో రామమందిరం నిర్మించటానికి గత నెల ఆగస్టులో భూమి పూజ చేశారు. అప్పటి నుంచి అయోధ్యలో భూధరలు అమాంతం పెరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. అయోధ్యను ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దుతామని ఆ రాష్ట్ర సీఎం యోగి ఆదిత్యనాథ్ వెల్లడించారు. నగరంలో పెద్ద ఎత్తున వసతులు సమకూరుస్తామని చెప్పిన ఆయన మూడు నక్షత్రాల హెూటళ్లతో పాటు ఎయిర్‌పోర్టును నిర్మిస్తామని ఇటీవల ప్రకటించారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com